RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్


Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :130 సోమవారం , ఆగష్టు 25, 2025, పేజీలు -20 వెల :5/-



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ కసరత్తు



హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అనుసరించనున్న వ్యూహంపై రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్, ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్‌పెరుమాళ్ ప్రజాభవన్‌లో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామిలతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ముందుకెళ్లే వ్యూంపై మంత్రులకు ఏఐసిసి కార్యదర్శి దిశనిర్దేశం చేశారు. ఉప ఎన్నికను గెలిచేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.

**కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి : మంత్రి పొన్నం**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రజాభవన్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులకు దిశానిర్దేశనం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన రేషన్ కార్డులు, సన్నబియ్య, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వడ్డీలేని రుణాలు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రతి ఇంటికి ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి బూత్‌కు ఒకరు ఇంచార్జ్‌గా ఉండి పారిశుధ్య,తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఎక్కడా ఉండకుండా చూడాలని తెలిపారు. బూత్‌ల వారీగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెండింగ్‌లో ఉన్న ఇతర పథకాలను పూర్తి చేయాలన్నారు




## పాలమూరు జిల్లా బిడ్డ.. జాతీయ నేతగా ఎదగడం గర్వకారణం



హైదరాబాద్, ఆగస్టు 24: ఎక్కడ రాజీ పడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఎదిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆదివారం హిమయత్ నగర్‌లోని సీపీఐ కార్యాలయం ముఖ్దుం భవన్‌లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలు, బహుజనుల కోసం పోరాడిన నేత సురవరం సుధాకర్ రెడ్డి అని పేర్కొన్నారు.
విద్యార్థి నేత నుంచి జాతీయ స్థాయి నేతగా ఆయన ఎదిగిన తీరును ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ నేతగా ఎదగడం గర్వకారణమన్నారు. అధికారం ఉన్నా.. లేకున్నా ఆయన ఎప్పుడూ తన సిద్ధాంతాలను వీడలేదని చెప్పారు. పలువురు మంత్రులు, వివిధ పార్టీల ఎమ్మెల్యేలతోపాటు వామపక్ష నేతలు.. సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.



## రాష్ట్రంలో పారిశుద్ధ్యం లోపించింది -హరీశ్ రావు-

జగదేవ్‌పూర్: వైరల్ జ్వరాలు రాష్ట్రంలో వ్యాపిస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సిద్ధపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్‌లో ఆయన పర్యటించారు. వైరల్ జ్వరాలతో చనిపోయిన వారి కుటుంబాలను కలుసుకున్నారు. వైరల్ ఫీవర్‌తో మృతి చెందిన మహేశ్ (35), శ్రవణ్ (15) కుటుంబాలను ఆయన ఓదార్చారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ.. "రాష్ట్రంలో పారిశుద్ధ్యం లోపించింది. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది" అని అన్నారు. మ్యాపూర్‌లో డెంగీ జ్వరంతో ఇద్దరు చనిపోయారని మండిపడ్డారు. మరో 40 నుంచి 50 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అన్నారు. గ్రామాలకు నిధులు లేక పంచాయతీ సెక్రటరీలు సమ్మె నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు.

## కమ్యూనిస్టు ఉద్యమానికి సురవరం మరణం తీరని లోటు: సీపీఐ(ఎం) నివాళులు



హైదరాబాద్:
సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి భౌతికకాయాన్ని సీపీఐ కార్యాలయంలో సీపీఐ(ఎం) అఖిల భారత కార్యదర్శి ఎంఏ బేబి, ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రఘువులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, టి.జ్యోతి, అఖిల భారత వ్యవసాయకార్మిక సంఘం ప్రధానకార్యదర్శి బి.వెంకట్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య, జూలకంటి రంగారెడ్డి, టి.సాగర్, మాజీ శాసనసభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి సందర్శించి నివాళులర్పించారు.

## ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ముందా? రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్




హైదరాబాద్ : పార్టీ మారిన ఎంఎల్ఎలు దమ్ముంటే తమ పదవులకు రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. రేవంత్ తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎంఎల్ఎలకు ఓటమి భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కెటిఆర్ మాట్లాడారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. - మిగతా2లో



## కిషన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు మంత్రి తుమ్మల ఫైర్

హైదరాబాద్, ఆగస్టు24 :
యూరియా పక్కదారి పట్టిందనే కేంద్రమంత్రి కిషన్ రెడ్డివ్యాఖ్యలను తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్రంగా ఖండించారు. వాస్తవాలు పక్కదారి పట్టేలా కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మీడియాతో మాట్లాడారు. 11ఏళ్లుగా లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందో కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. - మిగతా2లో

## 'గగన్‌యాన్ మిషన్'.. ఓ కొత్త అధ్యాయం: రాజ్‌నాథ్ సింగ్



## నాలుగు రోజుల పాటు భారత్‌లో ఫిజి ప్రధాని పర్యటన

వివరాలు2లో



## బీహార్‌లో ఇండియా కూటమిదే గెలుపు: రాహుల్ గాంధీ


అరేరియా : బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఇండియా కూటమి పార్టీలన్ని కలిసికట్టుగా పనిచేస్తున్నాయని.. ఫలితాలు ఇండియా కూటమికి అనుకూలంగా ఉంటాయని.. ప్రయత్నాలు ఫలప్రదం అవుతాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయన బీహార్‌లోని అరేరియాలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్ తోపాటు ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొన్నారు. ఎన్నికలకు ప్రతిపక్ష కూటమి ఉమ్మడి మేనిఫెస్టోతో

## అలుగు దుంకుతున్న చెరువ్వులు

**నిండు కుండల్లా 12,701 జలాశయాలు**



హైదరాబాద్, ఆగస్టు 23
ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో చెరువులు నిండు కుండల్లా మారాయి. రాష్ట్ర వ్యాప్తంగా 34,740 చెరువులకు 12,701 చెరువులు అలుగులు పారుతున్నాయి. 10,240 చెరువు లు 75 శాతానికి పైగా నిండగా.. 5,681 చెరువులు 50-75 శాతం.. 3,302 చెరువులు 25-50% నిండాయి. ఆదిలాబాద్‌లో 977 చెరువులకు 556 చెరువులు అలుగు దుంకుతున్నాయి. 399 చెరువులు 75 శాతానికి పైగా నిండా యి. ములుగులో 2,142 చెరువులకు 1,529 చెరువులు పూర్తిగా నిండాయి. 473 చెరువుల్లో 75 శాతానికి పైగా నీరుంది. నల్లగొండలో 1,628 చెరువులకు 613 చెరువుల్లో 25% లోపు నీరు ఉంది. 25-50% లోపు నిల్వ కల చెరువులు 234, 50-75% లోపు 281 చెరువులు, 75-100% లోపు 317 చెరువుల్లో నీటి నిల్వలున్నాయి. - మిగతా2లో



## మూసీ ప్రక్షాళనకు రూ.375కోట్లు

హైదరాబాద్, ఆగస్టు24 :మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. మూసీరివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు గాను 2024, 25 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌లో కేటాయించిన విధంగా సుమారుగా రూ.375 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ నది ప్రక్షాళనలో భాగంగా నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. - మిగతా2లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## కిషన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు మంత్రి తుమ్మల ఫైర్

-మొదటిపేజీ తరువాయి

యూరియా సరఫరాలో జియో పాలిటిక్స్, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎర్ర సముద్రంలో నౌకాయనం నిలవడంతో యూరియా ఇంపోర్ట్ ఆగిపోయిందని చెప్పుకొచ్చారు. కిషన్ రెడ్డి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో సరఫరా లేదని చెబుతూనే మరోపక్క యూరియా పక్కదారి పడుతోందని ఆరోపణలు చేయడం వారి ద్వంద వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. యూరియా దిగుమతులు లేక దేశీయంగా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో లేక నెలకొన్న కొరతపై వాస్తవాలు దాచిపెడుతున్నారని ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో యూరియా కొరత నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడం కిషన్ రెడ్డి స్థాయికి తగదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మూసీ ప్రక్షాళనకు రూ.375కోట్లు

-మొదటిపేజీ తరువాయి

తాజాగా ఆర్థికశాఖ విడుదల చేసిన నిధులతో మూసీ ప్రక్షాళన మరింత వేగంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. మూసీ సుందరీకరణను రూ.4100 కోట్ల రుణం ఇచ్చేందుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టులో భాగంగా నదికి ఇరువైపులా రోడ్లు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. దీంతోపాటు మూసీనదిలో వరదనీరుతో పాటు డ్రైనేజీ నీటిని వేరు చేసేందుకు ఇంటర్ సెప్టర్ చానల్ నెట్‌వర్క్‌కు రూపకల్పన చేస్తున్నారు.

## నాలుగు రోజుల పాటు భారత్‌లో ఫిజి ప్రధాని పర్యటన

హైదరాబాద్: నాలుగు రోజుల పర్యటనలో భాగంగా రిపబ్లిక్ ఆఫ్ ఫిజి దేశ ప్రధాని సితివేని లింగమంటా రాబుక భారత్ కు చేరుకున్నారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఆయనకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ స్వాగతం పలికారు. ఆగస్టు 24 నుండి 27 వరకు ఆయన సతిమణి సులువేటి రబుకతో కలిసి భారత్‌ను సందర్శించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన క్యాబినెట్ మంత్రితో సమావేశం అవుతారు. ఆగస్టు 25న, రబుక హైదరాబాద్ హౌస్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలువనున్నారు. ఆ తర్వాత ఆయన రాష్ట్రపతి భవన్‌లో అధ్యక్షురాలు ద్రౌపది ముర్మును కలుస్తారు. ఆగస్టు 26న, ఫిజియన్ నాయకుడు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్ నిర్వహించే సప్రూ హౌస్‌లో ఉపన్యాసం ఇవ్వనున్నారు. ఆగస్టు 27న ఆయన ఢిల్లీ నుండి బయలుదేరడంతో ఫిజి ప్రధాని పర్యటన ముగుస్తుంది.

## అలుగు దుంకుతున్న చెరువులు

-మొదటిపేజీ తరువాయి : 183 చెరువులు అలుగు పారుతున్నాయి. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేట పరిధిలో 1,225 చెరువులకు 8 మాత్రమే 25% లోపు నిల్వలు కలిగి ఉన్నాయి. 16 చెరువుల్లో 25-50 శాతం మధ్య, 110 చెరువుల్లో 50-75 శాతం లోపు, 449 చెరువుల్లో 75-100 శాతం లోపు నీరు ఉంది. 642 చెరువులు అలుగులు పారుతున్నాయి.

## లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ విభాగంలో తెలంగాణ హబ్‌గా ఎదిగింది: సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్, ఆగస్టు24 :

తెలంగాణ లైఫ్ సైన్సెస్‌కు కేంద్రంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. తాము తెలంగాణ రైజింగ్ -2047 అనే ప్రయాణాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. దేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకునే 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని వ్యాఖ్యానించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇవాళ(ఆదివారం) హైదరాబాద్‌లో బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025 సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఇన్నోవేటింగ్ ఫర్ భారత్ - ది బయోడిజైన్ బ్లూప్రింట్‌ను సీఎం ఆవిష్కరించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. బయోడిజైన్ ఉపయోగించి వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. దేనినైనా మనం రూపొందిస్తే దాని ప్రయోజనం, పనితీరు, రూపం ప్రాథమిక అంశాలుగా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# యూరియాపై ఆందోళన వద్దు

-మొదటిపేజీ తరువాయి

**రాష్ట్రానికి సరఫరా పెంచేందుకు అన్ని రకాల చర్యలు**

రాష్ట్రానికి యూరియా సరఫరాను పెంచేందుకు మా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా ఆర్ఎఫ్‌సిఎల్ లో ఉత్పత్తి నిలిచిపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ సీజన్ లో 145 రోజుల్లో 40 రోజులు మాత్రమే ప్లాంట్ పనిచేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి పరిస్థితులు తలెత్తుతుంటే శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్ఎఫ్‌సిఎల్ సీఈవో అలోక్ సింఘాల్ ను ప్రశ్నించారు. మిమ్మల్ని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదని, రాష్ట్రాభివృద్ధిలో మాతో కలిసి నడిచే భాగస్వామిగా చూస్తున్నామని స్పష్టం చేశారు. ప్లాంట్ పునరుద్ధరణకు రూపొందించిన యాక్షన్ ప్లాన్‌ను సమీక్షించి మార్గనిర్దేశం చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూడవద్దన్నారు. రామగుండంలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ఆర్ఎఫ్‌సిఎల్ మాతృ సంస్థ ఎన్ఎఫ్ఎల్ కు సంబంధించిన ఇతర ప్లాంట్ల నుంచి తెలంగాణకు ప్రతి రోజు ఒక రేకు యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ విషయంలో మీకేమైనా ఇబ్బందులుంటే కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసానిచ్చారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఆర్ఎఫ్‌సీఎల్ సీఈఓ అలోక్ సింగాల్ , తెలంగాణ ఎన్ఎఫ్‌సీఎల్ సేల్స్ మేనేజర్, రాజేశ్ , ఆర్ఎఫ్సీఎల్ రామగుండం యూనిట్ హెడ్, జీఎం రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?.. రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్

-మొదటిపేజీ తరువాయి

బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం 20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి, తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా? అని నిలదీశారు. అభివృద్ధి-సంక్షేమంపై బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల పోలిక కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కెటిఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బిఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎంఎల్ఎలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కెసిఆర్ సిఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపులలో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా అభివృద్ధి చేసి చూపించామని చెప్పారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కెసిఆర్ మార్చారని పేర్కొన్నారు. అందుకే 2023లో ఒక్క ఎంఎల్ఎ సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లేశారని అన్నారు.

**హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ వృద్ధి అతలాకుతలం**

హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కెటిఆర్ ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్‌లో సిఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా..? అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చి వేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్‌లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కెటిఆర్ తెలిపారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కెసిఆర్ ఆ అప్పుతో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు,మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా..? అని అడిగారు. కెసిఆర్ 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. 200 ఉన్న పెన్షన్‌ను కెసిఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేశారని ప్రశ్నించారు.

**ఎంఎల్ఎలు తమవ స్వార్థం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లారు**

శేరిలింగంపల్లితో పాటు పార్టీ మారిన మిగతా నియోజకవర్గాల ఎంఎల్ఎలు ప్రజల కోసం కాకుండా, తమ సొంత లాభం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లారని కెటిఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. టైంపాస్ ముచ్చట్లు చెబుతూ, ఒకరోజు కెసిఆర్ మీద, ఇంకో రోజు తన మీద కేసులంటూ రేవంత్ పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ మహానగరానికి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని తేల్చి చెప్పారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను వదల్లేదని కెటిఆర్ ప్రశంసించారు.

## 'గగన్‌యాన్ మిషన్'.. ఓ కొత్త అధ్యాయం: రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ: ఆత్మనిర్భర్ భారత్ ప్రయాణంలో గగన్‌యాన్ మిషన్ ఒక 'కొత్త అధ్యాయం'ని సూచిస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం అన్నారు. వ్యోమగామి శుభాన్షు శుక్లా, ఎంపికైన మరో ముగ్గురు గగన్‌యాన్ యాత్రికులు దేశ 'రత్నాలు', జాతీయ ఆకాంక్షలకు మార్గదర్శకులుగా అభివర్ణించారు. సుబ్రోతో పార్క్‌లో భారత వైమానిక దళం నిర్వహించిన కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నలుగురు గగన్ యాత్రికులను సత్కరించారు. శుక్లా జట్టు సభ్యుడిగా ఉండి, భారత దేశానికి ప్రాతినిధ్యం వహించిన విజయవంతమైన 'ఆక్సియం 4 మిషన్' తర్వాత ఈ వేడుక జరిగింది. తక్కువ వనరులు ఉన్నప్పటికీ మన దేశం చంద్రయాన్ మొదలుకుని మంగళ్‌యాన్ వరకు అనేక మిషన్‌లు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. నలుగురు గగన్‌యాత్రికులుగా గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, గ్రూప్ కెప్టెన్ అజీత్ కృష్ణన్, గ్రూప్ కెప్టెన్ అంగద్ ప్రతాప్, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా ఎంపికైన విషయం తెలిసిందే. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)కు ప్రయాణించిన మొదటి భారతీయ వ్యోమగామి శుక్లా. ఆక్సియం మిషన్ 4 లో భాగంగా 20 రోజుల అంతరిక్ష పర్యటన తర్వాత, ఇతర తోటి ఖగోళ యోమోగాములతో ఆయన గత నెలలో భూమికి తిరిగి వచ్చారు.

## బీహార్‌లో ఇండియా కూటమిదే గెలుపు: రాహుల్ గాంధీ

-మొదటిపేజీ తరువాయి : బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఇండియా కూటమి పార్టీలన్ని కలిసికట్టుగా పనిచేస్తున్నాయని.. ఫలితాలు ఇండియా కూటమికి అనుకూలంగా ఉంటాయని.. ప్రయత్నాలు ఫలప్రదం అవుతాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయన బీహార్‌లోని అరేరియాలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్ తోపాటు ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొన్నారు. ఎన్నికలకు ప్రతిపక్ష కూటమి ఉమ్మడి మేనిఫెస్టోతో పోటీ చేస్తుంది దీనిని ఇప్పుడు రూపొందిస్తున్నామని, అధికార బిజెపి కూటమి ఓటమి ఇండియా కూటమి లక్ష్యం అని, బీహార్‌లో అధికార పక్షం గద్దెదిగడం ప్రజల ఆకాంక్ష. ఇది అనివార్యం అవుతుందన్నారు. ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఇక్కడ ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియ సర్ వివాదాస్పదం అయింది. ఇండియా కూటమి సంఘటిత బలానికి బీహార్ వేదిక అవుతుందని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలన్ని సిద్ధాంతపరంగా, రాజకీయంగా ఏకాభిప్రాయంతో ఉన్నాయి. పరస్పర ఆదరణ, గౌరవంతో సాగుతూ ఆశించిన సత్ఫలితాలు సాధించడం జరుగుతుందని చెప్పారు. బీహార్‌లో చేపట్టిన సర్ పూర్తి స్థాయిలో ఓట్ల చోరీ వ్యవహారం అయింది. ఎన్నికల సంఘం వ్యవస్థాగతంగా తన అధికారాన్ని దుర్వినియోగం చేసుకుంది. అధికార బిజెపి అధికారం నిలబెట్టేందుకు తన వంతు పాత్ర పోషించిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ మరో మారు ఆరోపించారు. అయితే బిజెపిపై ప్రేమతో ఇసి సాగించే ఆగడాలకు తాము అడ్డుకట్ట కడుతామని, అందుకే ప్రజలలో చైతన్యం కోసం యాత్ర చేపట్టినట్లు వివరించారు. తప్పు చేయడమే కాకండా, తాము తప్పులు ఎత్తి చూపినప్పుడల్లా ఎన్నికల సంఘం ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగుతోందని విమర్శించారు. వేర్వేరు ధర్మాలను పాటిస్తున్న ఎన్నికల సంఘం తన సహజమైన నిష్పక్షపాత ధోరణిని వీడితే ప్రజాస్వామ్యయుత ఎన్నికల పరిస్థితి ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. బీహార్ ఎన్నికలకు ఇండియా కూటమి తరఫున ముఖ్యమంత్రిగా తేజస్వీ యాదవ్‌ను ప్రకటిస్తారా? అనే ప్రశ్నకు రాహుల్ గాంధీ సమాధానం ఇవ్వలేదు. తామంతా ఒక్కటే అని,ముందుగా ఓట్ల చోరీకి అడ్డుకట్ట వేయాల్సి ఉందని చెప్పారు. విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నేత దీపాంకర్ భట్టాచార్య, ముఖేష్ సైనీ ఇతరులతో పాటు కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ కూడా పాల్గొన్నారు.

## తెలంగాణలో మరో భారీ అగ్ని ప్రమాదం




హైదరాబాద్, ఆగస్టు24,: మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్‌లో గల ప్లైవుడ్ గోడౌన్‌లో ఇవాళ(ఆదివారం) భారీ అగ్నిప్రమాదం జరిగింది. ప్లైవుడ్ గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం జరగడంతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. స్థానికులు వెంటనే అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ఘటన జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, అయితే గోడౌన్‌లో ఉన్న లక్షల విలువైన సామాగ్రి కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వాంకిడి మండల కేంద్రంలో జోరుగా, హుషారుగా బసవన్నల పండుగ





**-తీన్మార్ నృత్యలతో సందడి చేసిన కర్షకులు**

**వాంకిడి, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండల కేంద్రంతో పాటు మండలం లోని గ్రామాల్లో పోలాల అమావాస్య పండుగ ను రైతులు ఘనంగా జరుపుకున్నారు. రైతులు ఎద్దులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా రైతులు ఉదయాన్నే తమ ఎడ్లను వాగులు, చెరువుల వద్దకు తీసుకెళ్లి, స్నానాలు చేయించారు. కొమ్ములకు రంగులు దిద్ది, కాళ్లకు గజ్జెలు కట్టి, కుశాటలు, జూలు ఇతర సామగ్రితో వాటిని అందంగా అలంకరించారు. అనంతరం హనుమాన్ ఆలయాలకు తీసుకెళ్లి, ప్రదక్షిణలు చేయించారు. ఇంటి వద్ద ఎడ్లకు ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు. ఉదయం నుంచే ఆలయాల వద్ద సందడి చేశారు. పలు గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు. వాంకిడి మండల కేంద్రంలో హనుమాన్ ఆలయం ప్రాంగణం లో ఎద్దులతో శోభ యాత్రను నిర్వహించారు. రైతులు ఎద్దులతో కలిసి హనుమాన్ ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి రైతులందరూ కలిసి ఎద్దులకు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. డప్పు వాయిద్యాలు వాయిస్తూ తీన్మార్ దరువులతో హనుమాన్ ఆలయం ప్రాగణం మొత్తం మార్మోగిపోయింది. ఈ శోభ యాత్రలో వాంకిడి మండల ఎస్సై దుర్గం.మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మండలం లోని వివిధ పార్టీల రాజకీయ నాయకులతో కలిసి ఎద్దులకు పూజలు చేశారు. సింగల్ విండో చైర్మన్ జబోరె పెంటు,మాజీ సర్పంచ్ బండె తుకారాం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులె నారాయణ, బి.జే.వై.ఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సుచిత్, పోలిస్ సిబ్బంది , మండలానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు, జిల్లా ఆరే సంఘం అధ్యక్షులు జైరాం,గ్రామానికి చెందిన కుల పెద్దలు ,మండల పాత్రికేయులు జయంత్ కుమార్, వెంకన్న,సునీల్ కుమార్,రాంబాబు మరియు యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవునిగుట్ట తాండ భజన భక్తులకు ఘన సన్మానం

**-జిల్లా సేవలాల్ సేన అధ్యక్షులు, కమిటీ సభ్యులు.**

**కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 24.**



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని దేవునిగుట్ట తండాలో జగదాంబ సేవాలాల్ మాత ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో నెలరోజులపాటు భజన కీర్తనలతో( లంబాడ) బంజారా భాషలలో భజన కీర్తనలు చేసిన భజన భక్తులు కోల పకీర నాయక్ మెగావత్ కిషన్ నాయక్ వడిత్య తారాసింగ్ గుగులోత్ పూల్ సింగ్ మెగావత్ దేవుల నాయక్ మూడు గంగారం దేవి సింగ్ వడిత్య రూప్సింగ్ దన్ సింగ్ జిల్లా సేవల సేన కమిటీ అధ్యక్షులు కోలా సీతారాం నాయక్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో నెల రోజులపాటు ప్రత్యేక పూజలు చేస్తూ దుప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన కమిటీ అధ్యక్షుడు సీతారాం నాయక్ మాట్లాడుతూ.... సేవాలాల్ మహారాజ్ ఆవులపై లదెనీ భాగంగా ఇండియా మొత్తంలో 1739 సం :లో దేశం మొత్తంలో ఆహారాన్ని అందించేవారు అని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ అంటరానితనాన్ని దూరం చేసి తాండలను ఏర్పాటు చేసి తాండలోని నాయక్,కారోభారీ అనే వ్యవస్థ ఏర్పాటు చేశారు. పది మంది కుటుంబాలను గూడులుగా ఏర్పాటు చేసి తాండాలుగా నామకరణం చేశారు. తాండవాసులకు ఏకతాటిపై తీసుకొచ్చి వారి జీవన విధానాన్ని మారుస్తు సమాజంలో జీవించేటట్టు పలు సూచనలను చేశారు. అతనికి జగదంబ మాత పూజారిగా కోలిసేవారు. జీవాల హత్యను సహించేవారు కారు, ప్రతి తండాల్లో జగదాంబ దేవి ఆలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని తాండవాసులందరూ భజన కీర్తనలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాలాల్ సేన కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు వడిత్య రామ్ కిషన్ కోర్ర రవి నేనావత్ రామచందర్ విట్టల్ సర్దార్ రాత్ల నారాయణ కేతావత్ సురేష్ మూడు శంకర్ హలావత్ కిషన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ సిబ్బందితో కలిసి చాకచక్యంగా అగ్ని ప్రమాదం అదుపు చేసిన

**-కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ గడ్డం ప్రవీణ్ కుమార్**

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఈ రోజు 24-08-2025 న ఉదయం సుమారు 3 గంటల సమయంలో, కొత్తగూడెం పట్టణంలోని చిన్న బజార్ లో గల దుర్గాభవాని సెల్‌ఫోన్ %డ% వాచ్ (డందగురి కుమార్ బాబు) షాప్ లో అగ్ని ప్రమాదం సంభవించింది. నైట్ పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ ఐ గడ్డం ప్రవీణ్ కుమార్, చాకచక్యంగా స్పందించి, వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. బ్లూకోట్ పి సి లను అప్రమత్తం చేశారు.తరువాత ఫైర్ సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తెచ్చారు. ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ సమయస్ఫూర్తి, చాకచక్య చర్యల వలన మంటలు పక్క దుకాణాలకు వ్యాపించకుండా,నివారించబడ్డాయి.ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగలేదు, అయితే ఆస్తి నష్టం జరిగింది. చాకచక్యంగా వ్యవహరించిన కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ ఐ గడ్డం ప్రవీణ్ కుమార్ స్థానిక ప్రజలు మరియు వ్యాపారస్తులు అభినందించారు.

# సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం నూతన కమిటీ

**-కమిటీ అధ్యక్షుడిగా బానోత్ నాగేశ్వరరావు.**

**ప్రధాన కార్యదర్శిగా పద్దం శ్రీనివాస్.**

**మణుగూరు ఆగష్టు 24, తెలంగాణ పత్రిక.**



సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం మణుగూరు ఏరియా కమిటీ ఎన్నికలు శనివారం రాత్రి పొద్దుపోయాక స్థానిక సి ఈ ఆర్ క్లబ్లో నిర్వహించడం జరిగిందని ఆ సంఘం ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ళ రమేష్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య కృష్ణమూర్తిల నాయకత్వంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా భానోత్ నాగేశ్వరరావు, ఓవర్ మ్యాన్, కొండాపురం మైన్ మరియు ప్రధాన కార్యదర్శిగా పద్దం శ్రీనివాస్ జనరల్ అసిస్టెంట్, ఓసి టు మైన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బానోత్ అఖిల్ ఓవర్ మెన్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు పర్యవేక్షకులుగా సంఘం గౌరవ అధ్యక్షుడు మాలోత్ మాణిక్రామ్, సెంట్రల్ ట్రెజరర్ పి ప్రశాంత్ మరియు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎమ్ కరుణాకర్ వ్యవహరించారు?. మణుగూరు ఏరియా సంఘం గౌరవ అధ్యక్షులు గా టి మధుసూదనరావు అసిస్టెంట్ మేనేజర్, వైస్ ప్రెసిడెంట్ లు గా వినోద్ కుమార్, భూక్య రాములు, జి రత్న, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గా డి కృష్ణ గారు, గుగులోతు రమేష్, మూడ్ వెంకటేష, శ్రీ తోలెం రఘు, జాయింట్ సెక్రటరీలు గా సున్నం మహేష్ , ఎల్ మంగీ , శ్రీమతి సి హెచ్ స్వప్న , పద్దం అనూష, కోశాధికారి భూక్య శ్రావణి , ఉప కోశాధికారి గా శ్రావణి మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా భూక్య స్వరూప ,సున్నం స్వరూప గా ఎన్నికయ్యారు. వీరందరూ మణుగూరు ఏరియా గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మూడు సంవత్సరాలు పదవిలో కొనసాగుతారని కేంద్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు. కార్యక్రమంలో గోళ్ళ రమేష్, డీజీవిఎమ్ రాష్ట్ర అధ్యక్షుడు, భూక్యా కృష్ణ మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బానోత్ సాయిపవన్, వర్కింగ్ ప్రెసిడెంట్, బొర్ర రాంబాబు,డిప్యూటీ జనరల్ సెక్రటరీ, వాంకుడోత్ శివ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మాలోత్ మానిక్ రామ్, అడ్వైజర్, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**- 5గురు అరెస్ట్, రూ. 78,927/- నగదు,5 సెల్ ఫోన్లు స్వాధీనం.**

**-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,24 (తెలంగాణ పత్రిక):**



మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఏనుగండ్ల గ్రామ పరిధిలోని కమ్మరి దాతత్రి పొలంలో కొందరు పేకాట ఆడుతునరానే సమాచారంతో మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీస్లు దాడి నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిని కొల్చారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రూ. 78,927- నగదు,5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు హెచ్చరించారు.

## ఆర్ కె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**లక్షెట్టిపేట, ఆగస్టు 24, తెలంగాణ పత్రిక :**



పట్టణంలోని ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్ లో కరీంనగర్ ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ బండారి రాజ్ కుమార్ మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరంలో ఎక్కువమంది పేద ప్రజలు చికిత్స పొందలన్నారు. వైద్య శిబిరంలో ఆధునిక పరికారాలతో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించమని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో 100 మందికి పరీక్షల నిర్వహించి మందులు పంపిణీ చేశారు. రక్త పరీక్షలు, ఈసీజీ చేసినట్లు తెలిపారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ నాయకులు షేక్ చాంద్, మాజీ కోఆప్షన్ సభ్యులు నూనె ప్రవీణ్, బిళ్ళ మారుతి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని

**-వెల్దుర్తి ఎస్సై రాజు సూచించారు**



**వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,24 (తెలంగాణ పత్రిక):**

భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని వెల్దుర్తి ఎస్సై రాజు సూచించారు. మెదక్ జిల్లా వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు, పలు రాజకీయ పార్టీ నాయకులు యువజన సంఘాలు హాజరయ్యారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తప్పనిసరిగా ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాలన్నారు. విద్యుత్తు ఏర్పాటుకు కూడా అధికారుల నుండి అనుమతి తీసుకోవాలని సూచించారు. డిజె సౌండ్ ఏర్పాటు చేయవద్దని, అనేక మండపాల వద్ద ప్రత్యేక కాపలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వినాయక విగ్రహాలు తరలించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ పెంట్యా నాయక్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరు

**-తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ తెలిపారు**



**వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,24 (తెలంగాణ పత్రిక):**

గ్రామాల అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరు అయ్యాయని తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ తెలిపారు. వెల్దుర్తి మండలం ఎల్కపల్లి గ్రామంలో శనివారం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు వీధుల్లో సిసి రోడ్డు నిర్మాణానికి 10 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.ఎవరైనా సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకునే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పలువురు లబ్ధిదారుల కు ఇల్లు మంజూరు కాగా పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, మాజీ వార్డ్ నెంబర్ గారి కృష్ణ, పాండు, నిరంజన్, మహేష్, వెంకటేష్, దాసు, ఆంజనేయులు, కృష్ణ, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా మట్టి వినాయక విగ్రహాన్ని బహుకరించిన

**-యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు..**

**పెద్దపల్లి జిల్లా,ఆర్.సి.ఆగస్టు 24 ఆడిచర్ల రమేష్ (తెలంగాణ పత్రిక)**



సుల్తానాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన సీనియర్ పాత్రికేయులు యువ సంకల్ప ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు చిలగాని విశ్వనాథ్ పుట్టినరోజు సందర్భంగా హంగులు ఆడంబరాలు కాకుండా కేకులు కట్ చేయకుండా పది మందికి ఆదర్శంగా నిలవాలని సంకల్పంతో త్వరలో వినాయకుని నవరాత్రులను దృష్టిలో పెట్టుకొని తన ఇంట్లో మట్టి వినాయకుని పూజించాలని,ప్రతి ఒక్కరు మట్టి గణపతి పూజించాలని ప్రజల్లో అవగాహన తీసుకురావడం కోసం పుట్టినరోజు సందర్భంగా మట్టి గణపతిని బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, ఆషాడపు క్రాంతి కుమార్, సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ మాజీ వార్డ్ సభ్యులు విజయ శ్రీనివాస్,మేడి శ్రీధర్, బొబ్బిలి శ్యాం పటేల్,పెండ్యాల సమ్మిరెడ్డి,కుర్మ ధీరజ్,ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ను గృహ నిర్బంధం చేసిన పోలీసులు

**గంగాధర, ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక) :**



చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ను పోలీసులు ఆదివారం గృహనిర్బంధం (హౌస్ అరెస్ట్) చేశారు. నియోజకవర్గంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జనహిత పాదయాత్ర కారణంగా ముందస్తు చర్యగా పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ, "ప్రజల్లోకి రావడానికి అరెస్టులు చేస్తే తప్ప రాలేని పరిస్థితిలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజలను గృహనిర్బంధంలో ఉంచడం అర్థంలేని చర్య" అని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతును అణచివేయడానికి ప్రభుత్వ యంత్రాంగం ఉపయోగపడుతోందని ఆయన ఆరోపించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## జిల్లా ఉపాధ్యక్షునికి పలు గ్రామాల్లో ఘన సన్మానం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 24



భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రాచమడుగు వెంకటేశ్వర్రావు గారికి ఈరోజు మండలంలోని తాండ్రియాల,గంభీర్ పూర్ , బొమ్మెన గ్రామ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానం చేసి జిల్లా కార్యవర్గంలో స్థానం రావడంతో సంతోషాన్ని వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి,సీనియర్ నాయకులు బద్రి సత్యం,ఆనంద్ రెడ్డి,కాసోజీ ప్రతాప్, సునీల్,శ్రీను,నవీన్,మహేందర్, రాజేష్,సాయి రెడ్డి,రమేష్, రాజేశం, లింగమూర్తి,జగన్,అశోక్, రఘు,స్వామి,బాపురెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలోనిధుల దుర్వినియోగంపై విచారణ

వాంకిడి, ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి గ్రామ పంచాయతీలో పనులు చేపట్ట కుండనే గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తూ, మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ గత నెలలో జిల్లా కేంద్రం లోని కలక్టరేట్ లోని జిల్లా పాలనాధికారికి ఫిర్యాదుచేశారు. జిల్లా పాలనాధికారి మరియు జిల్లా పంచాయితీ అధికారి ఆదేశాల మేరకు డీ.ఎల్.పీ.వో ఉమర్ హుస్సేన్ శనివారం పంచాయతి కార్యాలయంలో విచారణ చేపట్టారు .గత ఐదేళ్ళ కాలంలో పనిచేసిన పంచాయితీ కార్యదర్శులు , సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు ఫిర్యాదుదారుడు ని విచారించి గ్రామ పంచాయతీ ఎంబి రికార్డులను మరియు పలు రిజిస్టర్లను సీజ్ చేశామని,త్వరలోనే జిల్లా ఉన్నతా ధికారులకు పూర్తి నివేదికను అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## గ్రామ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా



తెలంగాణ పత్రిక ఆగస్టు 24 సంగారెడి

జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రశాంత్ పటేల్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శంకర్, రాయికోడ్ గ్రామ అధ్యక్షులు మల్లేశం యూత్ ప్రెసిడెంట్ శివశంకర్ నాయకులు ఆరిఫ్ . ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించిన కడారి రాములు

వేములవాడ,ఆగస్టు,24, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి వీధిలోని భవన నిర్మాణ కార్మిక సంగం గుమ్మి. పుల్లయ్య భవన్ లో సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి. రాములు ఆధ్వర్యంలో కామ్రేడ్ సురవరం. సుధాకర్ రెడ్డి కి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ సురవరం. సుధాకర్ రెడ్డి 1998 మరియు 2004 లో నల్గొండ ఎంపీ గా రెండు పర్యాయాలు, 2012 నుండి 2019 వరకు సిపిఐ పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, ఆయన విద్యార్థి దశ నుండే అనేక పోరాటాలు చేశారని, పేదల హక్కుల కోసం ఉద్యమాలు చేశారని, సురవరం. ప్రతాప రెడ్డి గారి ఆశయాలను కొనసాగించారని తుదిశ్వాస వరకు ఎర్రజెండా పోరాటాలకు ఊపిరి పోశారని ఆయన ఆశయాలను కమ్యూనిస్టులుగా మేమందరం కొనసాగిస్తామని, ఆయన ఎత్తిన ఎర్రజెండాను మా భుజానా మోస్తూ ఆయన అడుగుజాడల్లో నడుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల. నర్సయ్య, కోకాపెల్లి. శాంతా, పండుగ. పోచమల్లు, పండుగ. చంద్రయ్య, ఆకుల. ఆంజనేయులు, డప్పు. శ్రీను, లాల. శ్రీను, దుర్గయ్య, పెంట. రాజేశం తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచీరాంను పరామర్శించిన మందకృష్ణ మాదిగ

పొతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 24.



పోతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ పోచిరాంను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జిల్లా సహాయ కార్యదర్శి పోచీరాంను పరామర్శించారు.ఆయన ఇటీవల ద్విచక్ర వాహనంపై ఎమ్మార్పీఎస్ సమావేశానికి వెళు తున్న సమయంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో ఆయనకు కుడిచేతి విరగడం కాలుకు బలమైన గాయం కావడంతో ఆయనను పరామర్శించడం జరిగింది. పోచీరంతో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.... ఎల్లవేళలా నీకు నేను అండగా ఉంటానని భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళన చెందొద్దని మనోధైర్యాన్ని ఇస్తూ అండగా ఉంటానన్నారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా కుటుంబానికి ఉంటాయని కుటుంబ సభ్యులతో తెలిపారు. ఆయన వెంట జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఉమ్మడి మండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

## వేములవాడ పట్టణంలో ములవాగు బ్రిడ్జి నుండి రాజన్న ఆలయం వరకు రోడ్డు నిర్మాణనికి శంకుస్థాపన

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,ఆగస్టు,24, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలో మూల వాగు బ్రిడ్జి నుండి రాజన్న ఆలయం వరకు 6 కోట్ల 50 లక్షల తో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే,ఆలయ ఈవో రాధ భాయి,మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు,చెలకల తిరుపతి మున్సిపల్ కమిషనర్ అన్వేష్. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.రాష్ట్ర వ్యాప్తంగా వేములవాడ రోడ్డు వెడల్పు పనుల కోసం ఎదురు చూస్తున్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా కోడేని కట్టేసే ఆనవాయితీ రాజన్న ఆలయంలో ఉంది.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడగానే వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ఏర్పడిన మొదటి మాసంలోనే వీటిడిఏ సమావేశం ఏర్పాటు చేసి మళ్లీ పోయిన 20 కోట్ల నిధులను తిరిగి తెప్పించి బద్ధిపోచమ్మ దగ్గర అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం చేశాం. ఆనాటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇదే రాజన్న తంతల మీద నా లగ్గం ఇక్కడే అయింది ఏటా వంద కోట్లు రాజన్న ఆలయానికి కేటాయించి అభివృద్ధి చేస్తానని మాటిచ్చి రాజన్న బక్తులను మోసం చేశాడు.రాజన్న భక్తులుగా ఈ ప్రాంత వాసులుగా గత ప్రభుత్వ హయాంలో ప్రతి బడ్జెట్లో నిధులు కేటాయిస్తారు కావచ్చు అని ఎంతో ఆశగా ఎదురుచూసే వాళ్ళం. ఆనాడు గత ప్రభుత్వం రంగు రంగుల బ్రోచర్లతో,రోడ్డు వెడల్పు చేసినట్టు రాజన్న భక్తులను మోసం చేశారు.ఎన్నిసార్లు ఎదురుచూసిన రాజన్న భక్తులకు మొండి చేసి చూపెట్టారు.. రాజన్న భక్తులుగా రాజన్న దేవాలయాన్ని గత ప్రభుత్వపై అనేక ఆందోళన చేసాము.రోడ్డు వెడల్పు సమయంలో కొందరు నాయకులు వచ్చి అటు ఇటు నడిచి పనులు ఎప్పుడు ప్రారంభం చేస్తారో చెప్పాలన్నారు.ఏది ఎప్పుడు చేయాలో మాకు తెలుసు.మేము ఏప్పుడు కూడా రాజన్న అలయకి నిధులు కేటాయిస్తామని చెప్పలేదు.వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి పథంలో తీసుకోవడానికి ప్రజాప్రభుత్వంలో ప్రభుత్వం 150 కోట్లు బడ్జెట్లో కేటాయించడం జరిగింది.2014 ముందు రాజన్న ఆలయం ఎలా ఉందో ప్రస్తుతం కూడా అలానే ఉంది.ఒక్క పాత ఇటుక తీసి కొత్త ఇటుక పేట్టలేదు.రాజన్న ఆలయ అభివృద్ధి నా ఒక్కడి ఏజండా కాదు.ఇది రాజన్న భక్తుల ఎజెండా. గత సంవత్సరం నవంబర్ 20 నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోని 8 మంది మంత్రుల చేతుల మీదుగా వేములవాడలో సుమారు 1000 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది.ప్రస్తుతం ఆనాడు శంకుస్థాపనలు చేసుకున్న పనులను నేడు వేగవంతంగా పూర్తి చేస్తున్నాం.జిల్లా యంత్రాంగం కలెక్టర్ సందీప్ కుమార్ నేతృత్వంలో అధికార యంత్రం పనులను చురుగ్గా పర్యవేక్షిస్తున్నారు.గత 54 సంవత్సరాలుగా వేములవాడ పట్టణవాసులు రాజన్న భక్తులు ఎంతో ఎదురుచూస్తున్నా రోడ్డు వెడల్పు పనులను నేడు ప్రారంభం చేయడం జరుగుతుంది.గతంలో అధికారంలోకి రాగానే 80 ఫీట్ల వెడల్పుతో చేస్తానని ఇచ్చిన హామీ మేరకు నేడు అమలుకి తీసుకువచ్చి రోడ్డు వెడల్పు చేస్తున్నాం.47 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి జిల్లా కలెక్టర్ ఖాతాలో జిల్లా కోట్ల జమ చేసి పనులు ప్రారంభం చేసాం.నేడు 6 కోట్ల 50 లక్షలతో 80 ఫీట్ల రోడ్డు పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేశాం. రోడ్డు వెడల్పులో భూములు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిది.వారిని ఎల్లవేళలా గుర్తు చేసుకుంటాం వారికి 2013 భూసేకరణ చట్టం ద్వారా నష్టపరిహారం చెల్లించడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణంతోపాటు అధునాతన పద్ధతుల్లో లైటింగ్ సిస్టం కూడా ఏర్పాటు చేస్తాం.నేడు ప్రారంభం చేసిన పనులే ఈ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెప్పడానికి నిదర్శనం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో ఉన్నారు.త్వరలోనే 76 కోట్లతో రాజన్న ఆలయ మొదటి దశ అభివృద్ధి పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది. ఇప్పటికే అగ్రిమెంట్లు పూర్తయి నమూనాలు త్వరలోనే రానున్నాయి.శృంగేరి పీఠాధిపతులు ఇప్పటికే తీసుకోవడం జరిగింది వేములవాడ పరిరక్షణ సమితి పట్టణ ప్రజల ఆలోచనలు సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది.35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణనికి టెండర్ పూర్తయింది త్వరలోనే పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది.ప్రజా ప్రభుత్వంలో రాజన్న ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు శీఘ్రదర్శనం కలిగేలా ఏర్పాటు చేస్తాం.నేటి కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న వేములవాడ పట్టణ ప్రజలకు రాజన్న భక్తులకు ధన్యవాదాలు.ఈ రోజు అభివృద్ధి కి క్షేత్రస్థాయిలో ముందు అడుగు పడింది.వేములవాడ పట్టణం ,రాజన్న ఆలయం రెండు కళ్ళలగా అభివృద్ధి చేస్తాం. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తాం.

## స్థానిక ఎన్నికల్లో వామపక్ష సామాజిక శక్తులతో కలిసి పోటికి సిద్ధం

-గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలపై పోరాటాలు

-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట ఆగస్టు 24 తెలంగాణ పత్రిక




వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వచ్చే వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేయాలని, అలాగే ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామాల్లో పేరుకుపోయిన స్థానిక సమస్యలపై పోరాటాల నిర్వహించి ప్రభుత్వ యంత్రాంగానికి కనువిప్పు కలిగించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు.

ఎంసిపిఐ(యు) దుగ్గొండి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి కామ్రేడ్ సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన గిర్నిబావిలోని జి ఆర్ బి ఫంక్షన్ హాల్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సమస్యలు పెరిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక సంస్థలకు ప్రభుత్వం కనీస నిధులు కూడా విడుదల చేయడం లేదని దాంతో స్థానిక సంస్థలు నిర్వీర్యంగా మారిపోయాయని ఈ క్రమంలో గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కార్యకర్తలు ఆందోళన పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేసేందుకు సమయత్త0 కావాలని కోరారు. సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే అన్ని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఎన్నికల హామీలన్నింటినీ అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ స్థానిక సమస్యలపై గ్రామాల్లో కార్యకర్తలు సర్వే నిర్వహించి స్థానిక అధికారులకు విన్నవించాలని పరిష్కార0 కాకపోతే పోరాటాలకి శ్రీకారం చుట్టాలని ఈ క్రమంలో అన్ని గ్రామాల్లో తక్షణమే పార్టీ సమావేశాలు నిర్వహించి కార్యచరణ చేపట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పేరుకపోయిన సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 1న ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశం ప్రారంభంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధానకార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు నాగేల్లి కొమురయ్య మండల సహాయ కార్యదర్శి ఎల్లబోయిన రాజు మండల నాయకులు గటికే జమున బుడిమే సురేందర్ బత్తిని కుమారస్వామి గీసపాక కొమురయ్య గాంధీ కుమారస్వామి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి నాణ్యమైన వైద్య సేవలు చేరవేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం




-ఉచిత వైద్య శిబిరాలు సమాజానికి మేలు చేసే ప్రజాహిత కార్యక్రమాలు

-పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో వైద్య శిబిరం నిర్వహించిన దొమ్మాటి కుటుంబ సభ్యులను అభినందించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల నియోజకవర్గం ఆగస్టు 24 తెలంగాణ పత్రిక

ఆదివారం పరకాల మండలం మల్లక్క పేట గ్రామంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకముందు మల్లక్కపేట ఆర్చ్ నుండి ప్రభుత్వ పాఠశాల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. వైద్య సిబ్బందిని శాలువాతో ఎమ్మెల్యే గారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని,ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సమాజానికి మేలు చేస్తుంది" అన్నారు.పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో వైద్య శిబిరం నిర్వహించిన దొమ్మాటి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.వైద్యులు,సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ,



రోగులకు అవసరమైన మందులు, పరీక్షలు, వైద్య సలహాలు సమగ్రంగా అందించాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తాయని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగివ్వడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని వైద్య సేవలను పొందారు. ఈ శిబిరంలో వివిధ విభాగాల నిపుణ వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.మల్లక్కపేట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# తైక్వాండో (కరాటే ) అకాడమీ ప్రారంభించిన లక్షెట్టిపేట ఎస్సై సురేష్

లక్షెట్టిపేట, ఆగష్టు 24,తెలంగాణ పత్రిక :

ఈరోజు లక్షెట్టిపేట మున్సిపాలిటీలో గురునానక్ ఫంక్షన్ హాల్ ఎదురుగా మంచిర్యాల్ జిల్లా తైక్వాండో సెక్రెటరీ మాస్టర్ జిల్లపెల్లి వెంకటస్వామి గారి మంచిర్యాల్ జిల్లా తైక్వాండో అధ్యక్షులు బుజ్జిరామరావు గారి సహకారంతో , జిల్లా ట్రెజరరీ కామిల్ల సుధాకర్ మాస్టర్ గారి ఆధ్వర్యంలో ఈరోజు తైక్వాండో కరాటే అకాడమీ లక్షట్టిపేట్ ఎస్సై గోపతి సురేష్ గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎస్సై గారు మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదమే కాదు, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి, క్రమశిక్షణను, మంచి అలవాట్లను పెంపొందించుకోవడానికి, మరియు సామాజికంగా ఎదగడానికి ఒక ముఖ్యమైన మార్గం. ఆధునిక





జీవితంలో చదువుల భారం పెరిగి, పిల్లలు క్రీడలకు దూరమవుతున్నా, సందర్భంలో వాటి ప్రాముఖ్యతను గుర్తించి గుర్తుచేస్తూ ఇలా పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్ గారు, మంచిర్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్ గారు మరియు మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాందేని వెంకటేష్ గారు , దొంత నరసయ్య గారు, మడిపల్లి స్వామి ,శివ, శ్రీనివాస్, సప్ప రవి,కోచ్ లుగా మహేష్, మధుకర్,ప్రసాద్,పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# పాపన్న గౌడ్ స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు సత్తా చాటాలి

నర్సంపేట ఆగష్టు 24 తెలంగాణ పత్రిక

దక్షిణ భారత తొలి బహుజన వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో బహుజనులు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని పాపన్న విగ్రహం కమిటీ అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం కమిటీ అధ్యర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సారయ్య గౌడ్,రమేష్ గౌడ్ మాట్లాడు తూ క్షత్రియ వంశస్తులే రాజులు కావాల్సిన తరుణంలో ఒక సామాన్యుడు, గీత కార్మిక కుటుంబానికి చెందిన సర్వాయి పాపన్న గౌడ్ 33 కోటలను జయించిన వీరుడన్నారు. ఎలాంటి అవకాశాలు లేని పాపన్న గౌడ్ గోల్కొండ కోటకు రాజయినప్పుడు ఆర్థికంగా, రాజకీయంగా అవకాశాలున్న నేటి తరుణంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో గౌడ కులస్తులు ఇతర బీసీ కులాలతో ఏకమై అధిక స్థానాలు సాధించాలన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక్క గౌడ కులస్తులకే చెందిన వాడు కాదని, బావుజను లందరికి చెందిన వాడన్నారు. ఛత్రపతి శివాజీకి సమకాలీకుడయిన పాపన్న గౌడ్ చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యంశాల్లో చేర్చాలని, అసెంబ్లీ, పార్లమెంట్ హాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటం పెట్టాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాపన్న గౌడ్ విగ్రహం కమిటీ కోశాధికారి ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు గండి లింగయ్య గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్ గౌడ్, గౌడ్, నాగేల్లి వెంకటనారాయణ గౌడ్,కోల వెంకటేశ్వర్లు గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్,గోపగాని వెంకట్ గౌడ్,శీలం వీరన్న గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, మంచిక రాజు గౌడ్, పంజాల వెంకట్ గౌడ్,కొండి రాము గౌడ్, గంధసిరి సామ్రాజ్యం గౌడ్, గౌడ్,సొల్తీ సాయికుమార్ గౌడ్,కల్లెపు వెంకట్ నారాయణ గౌడ్, గోడిశాల



మల్లయ్య గౌడ్,గంప రాజేశ్వర్ గౌడ్, దుపటి కుమార్ గౌడ్,కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, వేముల రవి గౌడ్, గండి రవి గౌడ్, గండి నర్సయ్య గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్,ముంజ అశోక్ గౌడ్, గండి సంతోష్ గౌడ్,సొల్తీ అనిల్ గౌడ్,తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్,ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, కక్కేర్ల అశోక్ గౌడ్, గండి రాము గౌడ్, సొల్తీ రవి గౌడ్, బాల్నే రాజు గౌడ్, జూలూరి శివ గౌడ్, బైరి నాగరాజు, దొంతి సంతోష్ గౌడ్, తాళ్లపెల్లి చేరాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ సాహితీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా దోమకొండ మండల వాసి జెట్టబోయిన శ్రీకాంత్

కామారెడ్డి, ఆగష్టు 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సాహిత్య, సాంస్కృతిక, సేవా సంస్థ అయిన విశ్వ సాహితీ కళావేదిక కు తెలంగాణ రాష్ట్ర అధ్యకులుగా జెట్టబోయిన శ్రీకాంత్ గారిని సంస్థ చైర్మన్ కొల్లి రమావతి నియమించారు. కవితాశ్వమేధం పుస్తక రచయిత జాతీయవాది శ్రీ జెట్టబోయిన శ్రీకాంత్ ని తెలుగు గజల్ గాయకుడు, నటుడు, ఉద్యమకర్త 125 ప్రపంచ భాషలలో గజల్స్ పాడటం ద్వారా మూడు గిన్నీస్ ప్రపంచ రికార్డులు సాధించిన గజల్ శ్రీనివాస్ గారి చేతుల మీదుగా సన్మానించి రమావతి గారు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు. ఈ నెల 17 వ తారీఖున ఆవిర్భవించిన నూతన సాహిత్య, సాంస్కృతిక, సేవా సంస్థ అయిన విశ్వ సాహితీ కళా వేదిక తెలుగు బాషా సంరక్షణ, సాహితీ విలువల సంస్థాపన ద్యేయంగా పనిచేస్తుందని కవులకు రచయితలకు ఇది ఒక అద్భుతమైన వేదిక అని శ్రీకాంత్ గారు తెలిపారు. శ్రీకాంత్ గారు అనేక పాటలు, కవితలు, పద్యాలు, ప్రేరణ నిచ్చే రచనలు ఎన్నో రాశారు. ముఖ్యంగా శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదికకు గాను శివశక్తి పవర్ఫుల్ సాంగ్ ఆన్ హిందూయిజం అనే భరతనాట్యనికి అనుగుణంగా గేయాన్ని రాయడంతో పాటు విశ్వహిందూ పరిషత్ కొరకు కాషాయపు కాంతికై సిద్ధమవ్వ హిందువా అంటూ అద్భుతమైన పాటలు రచించారు. శ్రీకాంత్ గారు సడలని సంకల్ప భలం, ఊహల ప్రతినిధి, తంగేడు పువ్వు, ఆకలి, ఎవరు నీవు, మూఢ నమ్మకాలు, లేత శ్రామికుడు, కంటి రెప్పలు, కాటేసే కాలం, నా నేటి తెలంగాణ, యుద్ధ నౌకలు, వెంటాడే జ్ఞాపకాలు, నాన్న, ఇంకెన్ని రోజులు, మాంగల్యబంధం, మత సామరస్యం, రైతుల ఆకలి కేకలు, సెల్యూట్ టు డాక్టర్స్, అమ్మకి ఆసరా, నవయుగ నారి, పేదోడి ప్రశ్న, ఆత్మహత్యలెందుకు, జగ్రంత ఆలోచించు, తెలుగు వెలుగు, మహా భారతం వంటి అద్భుతమైన కవితలు రాసి ప్రముఖులచే ప్రశంసలు పొందారు. సమైక్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ద్వారా సమాజం లోని మానవ హక్కుల కోసం పోరాడుతున్నారు.



కామారెడ్డి జిల్లా, దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ కేవలం కవిత్వమే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలిగా పాటలు పాడడం, చిత్రలేఖనం లో కూడా ప్రావీణ్యం సాధించారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం నిర్వహిస్తున్నారు. త్వరలో నాస్తికత్వమే నరరూప రాక్షసత్వం మరియు హైందవ సిందూరం అనే మరో రెండు పుస్తకాలు ఆవిష్కరించబోతున్నారని తెలిపారు.

# విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్బంగా రక్త దాన శిభిరం

లక్షెట్టిపేట, ఆగష్టు 24,తెలంగాణ పత్రిక:

మంచిర్యాల బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో , దాది ప్రకాశమని స్మృతి దివస్ " విశ్వ బంధుత్వ దినం సందర్భంగా "బ్రహ్మకుమారీ రాజయోగ కేంద్రం హైటెక్ సిటీ ఫేస్ 2 మంచిర్యాల లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శివిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సిస్టర్స్ అండ్ బ్రదర్స్ తో పటు మాంచెరిల్ మరియు లక్సెట్టిపేట ప్రాంత వాసులు 75 యూనిట్స్ సేకరించడం జరిగింది . ఈ రక్తదాన శిబిరాలు ఒక మాంచెరియాల జిల్లాలోనే కాకుండా మన తెలంగాణ రాష్ట్రంలో మరియు భారత దేశం లో అని రాష్ట్రాలలో 23-08-2025 నాటికీ 2 లక్షల యూనిట్స్ సేకరించడం జరిగింది . ది గిన్నిస్ వరల్డ్ రికార్డు స్థాయిలో డొనేట్ చేయడం జరిగింది . దీని ద్వారా తలసీమియా పేషెంట్ కు ప్రభుత్వ హాస్పిటల్స్ లో ని పేద ప్రజలకు ఉపయోగపడుతుంది . ఇపుడు బ్లడ్ బ్యాంకు లో కొరత ఉనందు వలన ఈ కార్యక్రమం పేద ప్రజలకు ఉపయోగపడుతుంది



.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా ఎక్స్ చైర్మన్ శ్రీ మంగీలాల్ సోమని గారు , రెడ్ క్రాస్ చైర్మన్ కే.భాస్కర్ రెడ్డి గారు , కోశాధికారి సత్యపాల్ రెడ్డి గారు మరియు హైటెక్ సిటీ ఫసె 2 అధ్యక్షులు ముల్కల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ స్పందన , కాసర్ల శ్రీనివాస్ , డాక్టర్ జగన్ , రామ్ ప్రసాద్ , సెంటర్ ఇంచార్జి బి .కే రామ దేవి , శ్రీ వాణి , ఆది సతీష్ గారు బ్రహ్మకుమారిలు పాల్గొన్నారు.

# కొంపల్లి లో "రాఘవేంద్ర క్యాంటీన్ - మినీ ఫంక్షన్ హాల్, ప్రారంభం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 24:



కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లి లోని ఎన్టీఆర్ చౌరస్తాలో మలిగే సుధాకర్, చిన్నా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "రాఘవేంద్ర క్యాంటీన్ - మినీ ఫంక్షన్ హాల్, కుబేరా ఈవెంట్స్" ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉద్యోగాన్వేషణ వైపు కాకుండా సొంతంగా వ్యాపారాలను నిర్వహిస్తూ అభివృద్ధి చెందాలని అన్నారు. ఇళ్లల్లో నిర్వహించే శుభకార్యాలు, గెట్ టు గెదర్ వంటి కార్యక్రమాలకు స్థానికులతో పాటు అందరికీ ఉపయోగపడేలా ఏర్పాటుచేసిన ఈ మినీ ఫంక్షన్ హాల్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, దప్పు కిరణ్, మాజీ పాక్స్ డైరెక్టర్లు నవీన్ గుప్తా, బూర్గుబావి సత్యనారాయణ, డైరెక్టర్లు మధు యాదవ్, టి.మల్లేష్, గుర్రాల కృష్ణ, నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్, మహేష్ యాదవ్, గిరి యాదవ్, బర్మా రాజు, కుంట వేణు, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ల లో రాగి దొంగిలించి అమ్ముతున్న 6 గురు వ్యక్తులు అరెస్టు



(తెలంగాణ పత్రిక ఆగస్టు 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం .. రఘు నాథ పాలెం మండలం మరియు అర్బన్ పోలీసు స్టేషన్ లో పలు దొంగతనాల్లో నిందితులుగా ఉన్న ఆరు గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు రైతుల పంట పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి అందులో ఉన్న కాపర్ ని తీసి అమ్ముతున్న ఈ ముఠా సభ్యులు వారి వద్ద నుండి 100 కేజీల రాగి, 20, 000 rupees స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా తెలిపారు కార్యక్రమంలో రఘు నాథ పాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ ఎస్సై Naresh, ఎసై తేజేశ్వర్ రెడ్డి సిబ్బంది రాజు, సంజీవ్ పాల్గొన్నారుద.

# బిగ్గెస్ట్ ఫ్యాషన్ - లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ను ప్రారంభం

-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 24:

కొంపల్లి మున్సిపాలిటీ పరిధి కె.వి.ఆర్ కన్వెన్షన్ నందు శ్రీవాణి రెడ్డి, డాక్టర్ సౌమ్య రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "ఫ్యాషన్ ఫెస్ట్ - ఫ్యాషన్ 4" బిగ్గెస్ట్ ఫ్యాషన్ - లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరికొత్త డిజైన్లతో ఫ్యాషన్, జువెలరీ వంటి ఉత్పత్తులను ఒకే చోట ఏర్పాటుచేస్తూ వినియోగదారులకు అందజేస్తూ ఈ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయడం మంచి పరిణామన్నారు. పెద్దలు, మహిళలు, యువత ఈ ఎగ్జిబిషన్ ను వీక్షించి వారి ఉత్పత్తులను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, నాయకులు కిట్టు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.ు

# మాజీ సర్పంచ్ వెంకట్రావమ్మ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక ఆగస్ట్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో))



ఎర్రుపాలెం మండలం, సఖినవీడు గ్రామ మాజీ సర్పంచ్ సూరనేని వెంకట్రావమ్మ ఆదివారం ఉదయం కన్నుమూశారు. ఆమె మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే వారి భర్త, మాజీ వైస్ ఎంపీపీ రామకోటేశ్వరరావుకు నామ ఫోన్ చేసి పరామర్శించారు. గ్రామ అభివృద్ధి కోసం సూరనేని వెంకటరావమ్మ చేసిన కృషి, సామాజిక సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె మరణం గ్రామానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటు అని నామ పేర్కొన్నారు. ఈ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.

# డివిజన్ లో పర్యటించిన భరత సింహారెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 24:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీ లో భారీ వర్షాల కారణంగా కురుస్తున్న రోడ్ల పై నీరు నిలిచిపోవడం తో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా భారతసింహారెడ్డి ని కాలనీ వాసులు సంప్రదించారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు బీ.వీ.నారాయణ, బి.సతీష్, ఎ.ఉమాపతి రావు, ఎం.శ్రీనివాస్, ఎం.కోటేశ్వరరావు, కె.కృష్ణారెడ్డి,టి.జి.సాయిలు, మల్లేష్ గౌడ్,కుమార స్వామి, మాధవ రెడ్డి, రవీందర్ రెడ్డి,ఎం.వి.కృష్ణా రావు,బాలరాజు, చక్రి, ఆలే గోపాల్, లవీన్ కుమార్, శంకర్, ప్రకాష్ రావు, సత్యనారాయణ, రాజు, అలె కిసాన్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# దారులన్నీ భవాని మాత జాతర వైపే

వాంకిడి ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలం లోని సరాండి గ్రామం గుట్టపై వెలసిన స్వయంభు భవాని మాత ఆలయంలో జరిగిన జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రెండు కిలోమీటర్లు కాలి నడకన తో చేరుకొని ,గుట్టపై ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్శకులతో జాతర వైభవంగా జరిగింది. గుట్ట పై ఎటు చూసిన భక్తులతో కిట కిట లాడింది. జాతరలో హోటళ్ళు మిఠాయి దుకాణాలు, ఆట వస్తువుల దుకాణాలు, గాజులు, దేవుడి చిత్రపటాలు, అలాగే భక్తులకు అవసరమైన వివిధ వస్తువులు, ప్రసాదాలు విక్రయించే అనేక రకాల దుకాణాలు వెలిశాయి. భక్తులకు సౌకర్యంగా ఉండేలా, వారికి అవసరమైన అన్ని రకాల వస్తువులు లభించేలా జాతర కమిటీ సభ్యులు దుకాణాలను ఏర్పాటు చేశారు. జాతరలో ఎలాంటి ఆవాంచనీయ ఘటనలు జరుగకుండా వాంకిడి ఎస్సై దుర్గం మహేందర్ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# జయరాం వ్యాయామశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన :జంపన ప్రతాప్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్24తెలంగాణ పత్రిక :



మహంకాళి అమ్మవారి బోనాల జాతర అనంతరం వ్యాయమశాలలో పూజలు చేయడం వల్ల ప్రతికూల శక్తులు తగ్గించి జీవితంలో విజయం కలుగుతుందని కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.న్యూ బోయినపల్లి లోని జయరాం వ్యాయామశాల లో ఆదివారం పూజలు నిర్వహించారు.ముఖ్య అతిధిగా జంపన ప్రతాప్ పాల్గొని పూజలు చేసారు. అనంతరం జంపన మాట్లాడుతూ ఆషాడ శ్రావణ బోనాల జాతర పూర్తి అయినా తరవాత అమావాస్య మరుసటి రోజు పూజలు చేయడం ఆనవాయితీ అని అన్నారు. ఈ కార్యక్రమం లో బి.రాజేందర్, సాయి పోతరాజ్,గిరి గౌడ్,దామోదర్ గౌడ్,సదానంద్,సత్యం గౌడ్,భరత్,మారుతి గౌడ్,సందీప్ రెడ్డి,సన్నీ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర అధ్యక్షులు రాఘవచారి వ్యాఖ్యలు అర్థరహితం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 23



జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం పై రాష్ట్ర అధ్యక్షులు ఇంజమూరి రాఘవచారి వ్యాఖ్యలు అర్థరహితమని జగిత్యాల జిల్లా స్వర్ణ కారుల సంఘం అధ్యక్షులు ఇల్లేందుల రాజు పేర్కొన్నారు. వ్యాఖ్యలకు నిరసంగా జిల్లా ఎస్పీకి పిర్యాదు చేశారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ ను కలిసి జరిగిన విషయాల్ని వివరిస్తూరాష్ట్ర అధ్యక్షుడిపై పిర్యాదు చెశారు.రాజ్యాంగబద్ధంగా సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేసుకొని వెళుతున్నామని,దీనిని నియంత్రించే హక్కు ఎవరికీ లేదని జిల్లా అధ్యక్షులు రాజు అన్నారు. బహిష్కరించడంసభ్యత్వం రద్దు చేయడం అలాంటి అధికారం ఎవరికీ లేదని తేల్చి చెప్పారు.చేస్తే చట్ట పరంగా శిక్షకు గురవుతారని,రాష్ట్ర అధ్యక్షులు ఇంజమూరి రాఘవచారి అజ్ఞానంతో,అవివేకంతో మాట్లాడినందుకు మొదటి తప్పుగా భావించినట్లు తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు, వీడియోలు ఇంతటితో ఆపివేయాలని,లేనిచో చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని రాజు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి గంగా ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు బొందుకూరి ఆగయ్య,కార్యవర్గ సభ్యులు కట్ట విజయ్, కట్ట నవీన్, ఈశ్వరోజు శ్రీకాంత్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు దుబ్బరాజేశ్వరస్వామి దేవస్థానము హుండీ లెక్కింపు

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఆగస్టు 24

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని శ్రీ దుబ్బారాజన్న దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం భాగంగా తేది:-25.08.2025 సోమవారము రోజున ఉదయము గం. 11:00 లకు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్, రేనవేశన్ కమిటీ సభ్యులు, భక్తులు మరియు హాజరు సభ్యుల సమక్షములో దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లో దేవాలయ ప్రాంగణము లో హుండీ లెక్కింపు ఉందని కార్యనిర్వహణాధికారి అనూష తెలిపారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

మందమర్రి టౌన్ఆగస్టు 24( తెలంగాణ పత్రిక )



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించినటువంటి కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి, అనారోగ్యంతో మరణించడం పార్టీకి తీరని లోటని ఒక గొప్ప మేధావిని పోరాట స్ఫూర్తిని ఇచ్చిన గొప్ప నాయకుడిని నేడు దేశం కోల్పోయిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు ఏఐటీయూసీ బ్రాంచి జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ లు అన్నారు నేడు సురవరం సుధాకర్ రెడ్డి, చిత్రపటానికి మందమర్రి పార్టీ కార్యాలయం వద్ద, పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈకార్యక్రమంలోపార్టీ మరియు యూనియన్ నాయకులు బండారి రాజేశం, సివి రమణ రావు, సట్ల కొండయ్య, ఎండి రసూల్, జెట్టి మల్లయ్య, రాజేష్ యాదవ్, ప్రేమ్ లాల్, ఆంటోని దినేష్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం విజయవంతం

-24 యూనిట్ల రక్తం సేకరణ

కామారెడ్డి, ఆగస్టు 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వర్ణయుగ శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవాన్ ఆలయంలో ఈ రోజు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),కామారెడ్డి రక్తదాతల సమూహం,రెడ్ క్రాస్ సొసైటీ ల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు,ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,18 సంవత్సరాల నుండి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరక ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకూ 4 వేలకు పైగా యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని అన్నారు.ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న సాయిమిత్ర సిండికేట్ సభ్యులకు,రక్తదాతలందరికీ ప్రశంస పత్రాలను అందజేసి సన్మానించడం నిర్వహించడం జరిగింది.ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని అన్నారు. రక్తదాతలు ప్రాణదాతలే అని,రక్తదాతల సేవలు వెలకట్ట లేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ వేదప్రకాష్, గంప ప్రసాద్,పర్శ వెంకటరమణ లు పాల్గొన్నారు.

# మొండెం కవర్లో.. కాళ్లు, చేతులు, తల ఎక్కడో..! హైదరాబాద్?లో భార్యను ముక్కలు ముక్కలుగా నరికి చంపిన భర్త

(తెలంగాణ పత్రిక ఆగస్టు 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




భర్తది రెడ్డి సామాజిక వర్గం.. భార్యది యాదవ సామాజిక వర్గం. ఇద్దరూ నలుగురికి ఆదర్శం అనిపించేలా ప్రేమ వివాహం చేసుకున్నారు. కానీ జీవితంలో మాత్రం ఆదర్శంగా బతకలేకపోయారు. భార్యభర్తల మధ్య ఏం గొడవలు ఉన్నాయో తెలియదు కానీ.. భార్యను అతి కిరాతకంగా ముక్కలు ముక్కలుగా నరికి కవర్ లో ప్యాక్ చేశాడు భర్త. ఈ ఘటన హైదరాబాద్ లో శుక్రవారం(ఆగస్టు 23) రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ కామారెడ్డిగూడ కు చెందిన మహేందర్ రెడ్డి అదే గ్రామానికి చెందిన యాదవ కులానికి చెందిన స్వాతి(22 అలియాస్ జ్యోతి)ని ప్రేమ వివాహం చేసుకున్నారు. 25రోజుల క్రితం హైదరాబాద్ నగరానికి వచ్చి బోడుప్పల్ లోని బాలాజీహిల్స్ లో అద్దెకు ఉంటున్నారు. మహేందర్ రెడ్డి రాపిడో నడుపుతున్నాడు. స్వాతి గర్భవతి అని స్థానికులు అందించిన సమాచారం ప్రకారం తెలిసింది. హత్య గురించి మహేందర్ రెడ్డి బంధువు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మహేందర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. గతంలో ఇద్దరు ఇదే ప్రాంతంలోని ఇదే ఇంట్లో ఓ పది నెలలు ఉండి వెళ్ళినట్లు స్థానికులు చెప్తున్నారు. మళ్ళీ 25 రోజుల క్రితం ఇక్కడికి వచ్చి ఉంటున్న వీళ్ల మధ్య ఏం జరిగిందనేది తెలియాల్సి ఉంది. మొండెం కవర్లో.. కాళ్లు చేతులు, తల ఎక్కడో..మహేందర్ రెడ్డి తన భార్యను అత్యంత కిరాతకంగా నరికి చంపాడు. బాడీని ముక్కలు ముక్కలుగా నరికి.. మొండెంను కవర్ లో ప్యాక్ చేశాడు. కాళ్ళు, చేతులు, తల వేరు చేసి ఎక్కడో వేసినట్లు తెలుస్తోంది. వాటి కోసం పోలీసులు వెదుతుకున్నారు. ఇంట్లో ఛాతీ భాగంమాత్రమే ఉందని పోలీసులు తెలిపారు. చంపేసి పోలీస్ స్టేషన్?కు. ఈ ఘటనలో ఆశ్చర్యకరమైన నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. మహేందర్ రెడ్డి స్వాతిని ప్రేమించినప్పటికీ పెళ్లి ఇష్టం లేదని తెలుస్తోంది. ప్రేమ వ్యవహారం బయటపడటంతో ఒప్పించి పెళ్లి చేశారు పెద్దలు. అప్పటి నుంచి అయిష్టంగా భార్యతో ఉంటున్న మహేందర్ రెడ్డి.. ఆమెను కడతేర్చాలని ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ప్లాన్ ప్రకారమే ఆమెను చంపేశాడని స్వాతి బంధువులు చెబుతున్నారు. స్వాతితో ఉండటం ఇష్టం లేకపోయినా జీవనం సాగిస్తున్నాడు. ఈ విషయంలో కుటుంబ సభ్యులు సర్ది చెప్పారు. వివాహం అయిన నాలుగు నెలలకే భార్య స్వాతి గర్భవతి అయ్యింది. ఇష్టం లేని భర్త మహేందర్.. అబార్షన్ చేయించాడు. ఆదివారం భార్య స్వాతిని చంపిన మహేందర్.. ఆ తర్వాత నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగిపోయాడు. మొండెం ఒక్కటే ఉండటంపై పోలీసులు ప్రశ్నించగా.. కాళ్లు, చేతులు, తల సమీపంలోని ప్రతాప సింగారం దగ్గర మూసీలో పడేసినట్లు తెలిపాడు. క్లూస్ టీమ్స్, ఫోరెన్సిక్, డాగ్ స్కాడ్ , డిఆర్ఎఫ్ బృందాలతో మృతదేహం కోసం గాలిస్తున్నారు...

# తెలుగుభాష మనతల్లి లాంటిది : మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ







-ఉన్నత విద్యను అభ్యసించాలంటే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరాలి: కొంతం దీపిక..

-జెసిఐ సికింద్రాబాద్,ఎస్ జెసి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్24తెలంగాణ పత్రిక :

విద్యార్థులు మెరిట్ సాధించి ఉన్నత స్థాయిలో విజయం సాధించి,ఉన్నత శిఖరాలు అందుకోవాలని,అలాగే సమాజం పట్ల గౌరవం కలిగించి,సమాజ సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు.ఆదివారం వెస్ట్ మారేడుపల్లి మల్టీ ఫంక్షన్ హాల్ లో జెసిఐ సికింద్రాబాద్,అండ్ సికింద్రాబాద్ జూనియర్ ఛాంబర్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో స్కాలర్టిక్ హానర్స్ పథకం కింద వివిధ ప్రభుత్వ పాఠశాలలో మెరిట్ సాధించిన 100 మంది విద్యార్థిని విద్యార్థులకు రూ.3000/ చొప్పున స్కాలర్షిప్ అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హర్యానా మాజీ రాష్ట్రపతి బండారు దత్తాత్రేయ,150 వ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక,జెఎఫ్ఎస్ సునీల్ గోయల్ పాల్గొని ప్రసంగించారు.అనంతరం గవర్నర్, కార్పొరేటర్ చేతుల మీదుగా సర్టిఫికెట్,స్కాలర్షిప్లను మెరిట్ విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ చదువును మెరుగు పరుచుకుంటూ,పెద్దలపట్ల గౌరవం కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. చదువుకోవడం వల్లే విద్యార్థులు భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలు అందిపుచ్చుకోవడం జరుగుతుందని,సమాజసేవకు ప్రోత్సాహం కలిగించేలేగా ఉండాలని,తెలుగు భాష మనతల్లి లాంటిది అన్ని బండారు దత్తాత్రేయ అన్నారు..అనంతరం మొండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించాలంటే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇదే వారి భవిష్యత్తుకి ప్రామాణికమవుతుందన్నారు. పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులపై దృష్టి సారించి చెడు అలవాట్లకు పాడవకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, కార్పొరేటర్ కొంతం దీపక తెలియజేశారు.. అదేవిధంగా నిరంతరంగా ఆరు సంవత్సరాల నుండి చేపట్టిన జెసి బృందానికి దీపిక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బానుక మల్లికార్జున్, విజయరామరాజు,నాగభూషణ్ రెడ్డి,జెసిఐ సికింద్రాబాద్ చైర్మన్ నాగ శ్రీధర్ బూరుగు, జెసిఐ సికింద్రాబాద్ ప్రెసిడెంట్ జెసి సందీప్ నీలకాంత్, సెక్రెటరీ శిరీష్ జవ్వాజి,జెసి. వరుణ్ డెబ్బది,ప్రవర్తనకర్తగంపనాగేశ్వరరావు, సుమిత్ గోయల్,చతుర్వేది వుతుకూరు, కే.వేణుగోపాల్,విద్యార్థుల తల్లిదండ్రులు, బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# స్వర్గీయ సురవరం సుధాకర్ రెడ్డి కి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

-గొప్ప కామ్రేడ్‌కు లాల్ సలాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



విద్యార్థి దశ నుంచి చివరి శ్వాస వరకు విలువలకు కట్టుబడి జీవించిన మహనీయుడు, గొప్ప కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కి లాల్ సలాం. శోకతప్త హృదయంతో వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నుంచి సీపీఐ జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు పనిచేయడం అంటే ఎంతటి నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదల ఉంటేనే సాధ్యం. సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుంచే ప్రజల జీవనస్థితిగతుల్లో మార్పు రావాలని కాంక్షించారు. సీపీఐలో కీలక నేతగా ఉన్నప్పటికీ అధికారపక్ష నేతలతో సంప్రదింపులు జరిపి ప్రజల కోసం పనిచేసేవారు. 2004లో విద్యుత్ పోరాటంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి ఆయన చేసిన పోరాటం మరువలేనిది. ఆ విద్యుత్ పోరాటం అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సురవరం సుధాకర్ రెడ్డి ఆలోచనలు ప్రతిఫలించాయి. వారి సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎప్పుడూ పరుష పదజాలం వాడలేదు. ఎవరినీ శత్రుభావంతో చూడలేదు. వారిని నేను అత్యంత అభిమానం గల నాయకుడిగా చూస్తాను.వారికి గౌరవం ఇవ్వాలన్న ఆలోచనతోనే అంతిమ సంస్కారాలు అధికారికంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి , యావత్ కేబినెట్ నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కేబినెట్ సహచరులు అందరూ మగ్దూమ్ భవన్‌కు వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు.సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం
సోమవారం,
ఆగష్టు 25 2025
కరీంనగర్


# పర్యావరణ హితం కోసం మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

**-మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభారాణి**

**పెగడపల్లి మండలం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 23**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మట్టి గణపతి విగ్రహాలను ఆదివారం శోభారాణి ప్రజలకు పంపిణిచేశారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ముఖ్యంగా మహిళలు,యువకులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించి ఘనంగా జరుపుకోవాలన్నారు



వినాయక మండపాల వద్ద 9 రోజులపాటు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనియ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శోభారాణి సూచించారు.ఆది దేవుడైనా వినాయకుడుని మట్టి విగ్రహాల రూపంలో పూజించడం ద్వారా సత్ఫలితాలు కలుగుతాయని తద్వారా మన కోర్కెలు నెరవేరుతాయన్నారు. ప్లాస్టిక్, రంగు, రంగుల విగ్రహాల ద్వారా పర్యావరణానికి హాని జరుగుతుందని ప్రజలందరూ వాటికీ దూరంగా ఉండి మట్టి విగ్రహాలను నెలకొల్పుకోవాలని ఆమే విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో యుగంధర్ రెడ్డి,సుధాకర్,పెయ్యాల రాజిరెడ్డి,తదితరులున్నారు.

# పేరుకే ప్రజా పాలన నడిచేదంతా అణిచివేత పాలన, దోపిడి పాలన

**-మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు సరికాదు**

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,ఆగస్టు,24)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం సర్పంచుల రావలసిన పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడించే విధంగా చొరవ చూపెట్టాలని మీనాక్షి నటరాజన్,కి వినతి పత్రం ఇచ్చే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరగా అక్రమంగా అరెస్టు చేసి సర్పంచుల ఉద్యమాన్ని అనిచివేసిన ప్రభుత్వం. ఇకనైనా సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించడం జరిగింది. అలాగే



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, చేస్తున్నది ప్రజాహిత పాదయాత్ర కాదు అది ప్రజా హింస పాదయాత్ర రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికీ అన్ని రంగాల్లో విఫలమైనందున స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రజల దృష్టి మళ్లించడానికి ఈ దొంగ పాదయాత్రలు మీయొక్క పాలనరహిత్యాన్ని ప్రజల పక్షాన నిలదీస్తారని టిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేస్తున్నారు ముందుగా మీరు ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలను అమలు చేయండి ఆ తర్వాత ప్రజల్లోకి రండి కానీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తామంటే ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీగా పోరాటం చేస్తూనే ఉంటాం ఈ కార్యక్రమంలో సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్, జిల్లా కార్యదర్శిలు చిందం రమేష్, బూర్గుల నందయ్య, గుంటి శంకర్, ఆరెపల్లి రాజు, మాజీ ఎంపిటిసి డబ్బు సృజన్ రెడ్డి, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు కట్ట గోవర్ధన్, తదితరులను అరెస్టు చేయడం జరిగింది.

# బీడీ కార్మికుల పిల్లలకు అవగాహన సదస్సు

**-కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ వెల్ఫేర్ కమిషనర్ శ్రీనివాస్**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 23**

ఆగస్టు 25 వ తేదీన కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ,వెల్ఫేర్ కమిషనర్ డి.శ్రీనివాస్ జగిత్యాలకు వస్తున్నారు. బీడీ కార్మికులకు ఉద్దేశించి బీడీ కార్మికుల పిల్లలు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 2025-26 సంవత్సరం గాను ప్రోత్సాహక ఉపకార వేతనం జిల్లా వ్యాప్తంగా బీడీ కార్మికుల పిల్లలు దాదాపు పదివేల విద్యార్థులు దరఖాస్తు చేసుకొనే విధానము పై అవగాహన కల్పించడానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురానిపేట లో ఉదయం 10 గంటలకు ఆన్లైన్ సర్వీస్ ద్వారా మినిమం 30 రూపాయలతో బీడీ స్కాలర్ షిప్ దరఖాస్తు చేసుకొనుట కొరకు సెంటర్ ఏర్పాటు చేసి పిల్లలకు రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. విద్యార్థులు తీసుకు రావలసిన డాక్యుమెంట్స్

విద్యార్థి స్టడీ సర్టిఫికెట్,ప్రోగ్రెస్ కార్డ్. విద్యార్థి బ్యాంక్ పాస్ బుక్. విద్యార్థి ఫోటో,ఆధార్ కార్డు. విద్యార్థి తండ్రి ఆదాయం సర్టిఫికెట్. బీడి కంపెనీ పిఎఫ్ గుర్తింపు కార్డు. ఒకటో తరగతి నుండి నాలుగో తరగతి1000 రూపాయలు, ఐదవ తరగతి నుండి 8వ తరగతి 1500,9వ,10 తరగతి 2000 రూపాయలు,ఇంటర్మీడియట్ కు 3000 రూపాయలు,డిగ్రీ ఐటిఐ పాలిటెక్నిక్,అగ్రికల్చర్ బీఎస్సీ 6 వేల రూపాయలు,బిటెక్ ఎంబిబిఎస్,ఎంబీఏ వారికి 25 వేల రూపాయలు.ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వారు డాక్టర్ శ్రీకాంత్ మెడికల్ ఆఫీసర్,బీడీ కార్మిక దవాఖాన జగిత్యాల వారు ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి కే రాము,జిల్లా కార్మిక కమిషనర్ సురేందర్



కుమార్,ప్రైవేట్ స్కూలు యజమాన్యాలు,బీడీ కంపెనీ మేనేజర్స్,బీడీ కార్మికుల నాయకులు,బీడీ కంపెనీ ఏజెంట్లు, బీడీ కార్మికులు,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.ఇట్టి కార్యక్రమం పర్యవేక్షణలో డాక్టర్ శ్రీకాంత్ మెడికల్ ఆఫీసర్ జగిత్యాల,డాక్టర్ మధుకర్ మెడికల్ ఆఫీసర్ , కోరుట్ల, ఫార్మసి ఆఫీసర్ శ్రీనివాస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు తిరుపతి పురానిపేట్ హై స్కూల్ జగిత్యాల ఏర్పాట్లు చేసినారు.

# యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

**-పోలీస్ పహారాలో యూరియా పంపిణి**

**నంగునూరు, ఆగస్టు 24(తెలంగాణ పత్రిక):**

యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వేకువ జాము మూడు గంటల నుండి రైతులు క్యూ లైన్ లో నిలబడి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో అందవలసిన యూరియా ప్రభుత్వ నిర్లక్ష్యం వలన పంపిణీ కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వం అని చెప్పిన ప్రభుత్వం రాష్ట్రానికి వెన్నెముక లాంటి



రైతుల వెన్ను విరుస్తోందని మండి పడ్డారు. రోజుల తరబడి యూరియా కోసం రైతులు పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన యూరియాను అనేక షరతులు విధించి పంచుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇంతకు ముందు ఒక బస్తా, రెండు బస్తాలు తీసుకున్న రైతులకు యూరియా ఇవ్వడం లేదని వాపోయారు. ఒక రైతుకు ఒక బస్తా మాత్రమే ఇస్తున్నారని అన్నారు. పోలీసుల పహారాలో యూరియా పంచుతూ రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు చేస్తామన్న రుణమాఫీ, ఇస్తామన్న రైతు బంధు పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు సరిపడే యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వర్ధోలు వేణు చక్రవర్తి, బీఆర్ఎస్ నాయకులు వేల్పుల అయిలయ్య, పరుశరాములు గౌడ్, పంగ కుమార్, బెదురు తిరుపతి, చింటూ, సోహెల్, సాగర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# క్యూ లైన్ లో 800 మంది.... వచ్చింది 400 బస్తాలు

**-యూరియా కోసం తప్పని తిప్పలు**

**-ఉదయం 3 గంటల నుంచి క్యూ కట్టిన రైతులు**

**-బస్తాలు దొరకక సీఎం కు వ్యతిరేకంగా నినాదాలు**

**నంగునూరు, ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక):**

రాష్ట్రంలో యూరియా కొరత లేదని ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో రైతుల కష్టాలు తీరడం లేదు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని రైతు వేదిక వద్ద ఆదివారం యూరియా కోసం రైతులు ఎదుర్కొన్న పరిస్థితులే ఇందుకు నిదర్శనం. నిలుస్తున్నాయి. యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడ్డారు. సుమారు 800 మంది రైతులు తెల్లవారుజామున 3 గంటల నుంచే యూరియా బస్తాల కోసం క్యూ కట్టారు. కేవలం 400ల బస్తాలు మాత్రమే అందుబాటులో ఉండడంతో సగం మందికి కూడా యూరియా దక్కలేదు. ఈ సందర్భంగా బస్తాల కోసం రైతుల మధ్య తోపులాట జరిగింది. రాజగోపాల్ పేట



పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. గంటల తరబడి వేచి చూసిన రైతులు యూరియా దొరకదని తెలిసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము పడుతున్న కష్టాలు ప్రభుత్వానికి, కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదా అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. "సీఎం డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేస్తూ తమ ఆవేదనను వెళ్లగక్కారు. వ్యవసాయానికి కీలకమైన యూరియా అందుబాటులో లేక పంటల సాగుకు ఇబ్బందులు



పడుతుంటే, మరోవైపు ప్రభుత్వం కొరత లేదని చెప్పడంపై రైతులు మండి పడ్డారు. ప్రభుత్వం సరైన ప్రణాళికతో యూరియాను అందుబాటులో ఉంచడంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియాను రైతులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. యూరియా లేక తమ పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

## అంబులెన్స్ లోనే పురుడు పోసిన సిబ్బంది

**-తల్లి బిడ్డలు క్షేమం**

**ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**



ఏటూరునాగారం మండలకేంద్రానికి దూరం లో,మారుమూల ప్రాంతంలో సరిగా దారి కూడా లేని గొత్తికోయ గూడెం లింగాపూర్.ఆ గ్రామంలో మడకం సోని 25 సంవత్సరాల గర్భిణీ స్త్రీకి పురిటి నొప్పులు రావడంతో ఏటూరునాగారం 108 అంబులెన్స్ కి స్థానిక ఆశ వర్కర్ సహాయంతో సమాచారంఅందించారు.విషయం తెలుసుకున్న సిబ్బంది పైలట్ దశరథ్, ఈఎంటి లోహిత హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గర్భిణీ స్త్రీ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలిస్తున్న తరుణంలో పురిటి నొప్పులు అధికం ఆవడాన్ని గమనించిన ఈఎంటి లోహిత ఎంతో చాక చక్యంగా వ్యవహరించి ఈఆర్సిపి డాక్టర్ వినయ్ సూచన సలహాలతో సుఖ ప్రసవం చెయ్యగా ఆరోగ్యవంతమైన ఆడ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి.సుఖ ప్రసవం అనంతరం తల్లి బిడ్డలకు అవసరమున్న చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తీసుకెళ్లి అడ్మిట్ చేశారు.ఎంతో చాక చక్యంగా వ్యవహరించి సుఖ ప్రసవం చేసిన ఈఎంటి లోహిత,పైలట్ దశరథ్ కి గర్భిణీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటన లో స్థానిక ఆశ వర్కర్ పల్లవి ఉన్నారు.

## జంగం భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రివర్యులు

**(తెలంగాణ పత్రిక ఆగస్ట్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**



ఖమ్మం రూరల్ లిపాటివారి గూడెం గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా నాయకులు మాజీ కార్పొరేటర్ జంగం భాస్కర్ తండ్రి జంగం వెంకయ్య ఇటీవల పరమపదించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్న ముఖ్య నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ , సాధు రమేష్ రెడ్డి ,మద్ది మల్లారెడ్డి , ప్రతాపనేని రఘు, అప్పారావు,షేక్ సైదులు,గుత్త నరేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## చెక్కుల పంపిణీ

**చిగురుమామిడి,ఆగస్టు24 (తెలంగాణ పత్రిక):**



సుందరగిరి గ్రామంలో కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తి దారుల సంస్థ ఆవరణలో 20మంది స్కూల్ పిల్లలకు ఒక్కొక్కరికి 800ల చొప్పున స్కాలర్షిప్స్,16 మంది రైతులకు తమ పశువులకు ఆడదూడలు పుట్టినందుకు ఒక్కొక్కరికి 500 రూపాయల పారితోషికం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మేనేజర్ నాగయ్య సూపర్ వైజర్,సంస్థ అధ్యక్షులు పిట్టల తిరుపతి, డైరెక్టర్లు,గందే రమేష్,గందే శ్రీనివాస్,గండికోట చిన్నశ్రీనివాస్,బట్టు మల్లయ్య,శ్రీమూర్తి శ్రీనివాస్, పెసరి శ్రీనివాస్,పత్యం రమేష్,గందే రాజు,ఎనగందుల శారద,కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్,వెంకటేష్,గంగరాజు, రాజుకుమార్ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి డంపు యార్డ్ నిర్మాణానికి రూ. 18 కోట్లు నిధులు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సంగారెడ్డి ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..**



సంగారెడ్డి జిల్లా మున్సిపల్ డంపు యార్డు నిర్మాణానికి రూ. 18 కోట్లు హెచ్ఎండిఏ నిధులు నుంచి మంజూరు చేయిస్తానని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఈ విషయంపై హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫంచ్తో మాట్లాడుతానని తెలిపారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.

## శబరిమలై కి మహాపాద యాత్ర

**ఇల్లంతకుంట ఆగస్టు 24 తెలంగాణ పత్రిక**



ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన అంతటి రామచంద్ర శబరిమలై కి మహా పాదయాత్ర వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా రామచంద్ర స్వామి మాట్లాడుతూ హిందూ ధర్మస్థాపనే ధ్యేయంగా. వర్షాలు సమృద్ధిగా పడి మన రాష్ట్రం కరువు కాటకాలు లేకుండా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని. మహాపాద యాత్ర ముస్తాబాద్ నుండి శబరిమలై కి 36 మంది స్వాములతో వెళ్లడం జరుగుతుందని తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## పద్మశాలీలకు ప్రభుత్వ పథకాలు అందించాలి

**-మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు జక్కని లక్ష్మీనారాయణ**



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,24)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలలో పద్మశాలిలకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు జక్కని లక్ష్మీనారాయణ, కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మండల పద్మశాలి సంఘం సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు ఆదరణ తగ్గిందని రెడీమేడ్ ఉత్పత్తులను ప్రజలు ఆదరిస్తున్న నేపథ్యంలో పద్మశాలి సామాజిక వర్గం కార్మికులకు ప్రభుత్వం అన్ని రకాల సహాయాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బిల్లా సత్యం, నాయకులు శ్రీపతి శ్రీనివాస్, మ్యాన కరుణాకర్, పచ్చునూరి సుధాకర్, ధ్యావనపల్లి శ్రీహరి, వేముల అశోక్, వేముల సత్యం, తదితరులు ఉన్నారు.

## 108 అత్యవసర అంబులెన్స్ వాహనాల్లో ఉద్యోగ అవకాశాలు

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 24**

రాష్ట్రంలో ఈఏంఆర్ఐగ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడుస్తున్న 108 అత్యవసర అంబులెన్స్ వాహనాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన బిఎస్సి బి జడ్ సి, ఏఎన్ఎం,జిఎన్ఎం,నర్సింగ్, బి ఫార్మసీ,ఏం ఫార్మసీ ఉత్తీర్ణులై వయస్సు 35 సంవత్సరాల లోపు ఉన్న అభ్యర్థులు ఈ నెల 26 న జిల్లా కేంద్రంలోని ఎస్వీఎల్ఆర్ గార్డెన్స్ విజయపురి కాలనీలో సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక జత జిరాక్స్ కాపీలతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు ఇంటర్వ్యూ కు హాజరు కావాలని 108 అత్యవసర అంబులెన్స్ సేవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్ జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## స్వశక్తి తో ఎదిగే యువతకు ప్రోత్సాహం అందించాలి

**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు కీసర**

**మోతె , ఆగస్టు 24 తెలంగాణ పత్రిక**



స్వ శక్తి తో ఎదిగే యువత కు ప్రోత్సాహం అందించాలి స్వశక్తి పై ఆధారపడి పనిలో నైపుణ్యం సాధించిన ప్రతి ఒక్కరు అభివృద్ధి సాధించటం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు అధివారం మండల కేంద్రం లొ శ్రీ లక్కీ హీరో మోటార్ వెహికిల్ షోరూం ను ప్రారంభించిన అనంతరం అయన మాట్లాడుతూ తల్లి దండ్రులు సంపాదించిన ఆస్తుల పై యువత ఆధార పడకుండ ప్రతి ఒక్కరు తమకు నచ్చిన రంగాలను ఎంచుకొని ఆయా పనుల పట్ల శ్రద్ధతో పని చేసి నైపుణ్యం సాధించిన తరువాత కొత్త కొత్త ఆలోచనలతో మరిన్ని సంస్థ లు స్థాపించడం తో ఉపాధి మార్గాలు సృష్టించు కోవాలని సూచించారు ఈ కార్యక్రమం లో షాపు యాజమాన్యం రెబ్బ సైదులు , అరుణ , శివ , రోహిత్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలుగు వీరన్న ,బి సి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు అండెం లింగయ్య , వడ్డెర సంఘం మండల అధ్యక్షులు తురక వీరస్వామి , మాజీ యం పి టి సి నోముల వెంకన్న , హన్మరెడ్డి , బొక్క వీరా రెడ్డి ,బొడ్డు నర్సయ్య , కారింగుల కనకయ్య , తదితరులు పాసల్గొన్నారు.

## శాంతియుత వాతావరణ,భద్రతతోనే గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**-గణేష్ మండపాల నిర్వాహకులతో అవగాహన సదస్సు**

**-ప్రతి మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి::సీఐ మొగిలి**



**ముస్తాబాద్ ఆగష్టు 24(తెలంగాణ పత్రిక)**

ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని యాదవ సంఘంలో సిఐ మొగిలి గణేష్ మండపాల నిర్వాహకులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రత శాంతిభద్రతల ప్రయోజనాల కోసం గణేష్ మండపాన్ని ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అన్నారు.గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్ళడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ప్రతి మండపల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,గొడవలు,అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు,పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధమని అన్నారు. మండపాల వద్ద శోభయాత్రలో మహిళలకు,పిల్లలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

# యోధుల చరిత్రకు ఉమ్మడి రాష్ట్రంలో దక్కని స్థానం

**- మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు.**

**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక):**





ఉమ్మడి రాష్ట్రంలో పోరాట యోధుల చరిత్రకు సరైన స్థానము దక్కలేదని మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్, చాకలి ఐలమ్మ, కొమురం భీమ్ వంటి తెలంగాణ గొప్ప పోరాట యోధుల చరిత్ర బయటకు తేలేదని విమర్శించారు. సిద్దిపేట జిల్లా చైనాకోడూరు మండలం గోనెపల్లిలో, గౌడ సంఘం, కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మాజీ మంత్రి వి శ్రీనివాస గౌడ్, స్థానిక నేతలతో కలిసి మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను పుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చడమే కాక జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా జరిపామని చెప్పారు. లండన్ లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం సర్వాయి పాపన్న చరిత్ర పోరాట పటిమను అధ్యయనం చేసి పుస్తకాన్ని ప్రచురించారని అన్నారు. లండన్ లోనున్న విక్టోరియా మ్యూజియంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ రాతి విగ్రహం ఏర్పాటు చేశారని చెప్పారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను బ్రిటన్ దేశం గుర్తించింది కానీ మన దేశం గుర్తించలేదని తెలిపారు. పేదల కష్టాన్ని దోచుకుంటున్న ఆనాటి పాలకులపై తిరగబడి సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం చేశారని చెప్పారు. ఈ పోరాటంలో 20 కోటలను జయించి గోల్కొండ కోటపై జెండా ఎగుర వేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవం, ధీరత్వాలకు సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని తెలిపారు. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా సబ్బండ వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం కల్పించి స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాపన్న గౌడ్ ఆశయాలను అమలు చేసిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి గీత కార్మికుల సంక్షేమం, అభ్యున్నతి కోసం కృషి చేసిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 767 ద్వారా హైదరాబాద్ లోని 63 సొసైటీలను (140 కల్లు దుకాణాలను) మూసి వేసి గీత కార్మికుల ఉసురు తీసిందని అన్నారు. తెలంగాణ వచ్చిన వెంటనే కేసీఆర్ ఆ సొసైటీలను పునరుద్ధరించి కల్లు దుకాణాలకు అనుమతి ఇచ్చారని చెప్పారు. చెట్ల పన్నును శాశ్వతంగా రద్దు చేసి, రూ.7 కోట్ల బకాయిలను రద్దు చేసినట్లు తెలిపారు. తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు పడి మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా రూ.5 లక్షల పెంచామని అన్నారు. గీత కార్మికులకు పెన్షన్ వయసును 50 సంవత్సరాలకు తగ్గించినట్లు చెప్పారు. రూ.20 కోట్లతో నెక్లెస్ రోడ్ లో నీరా కేఫ్ సెంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ హరిత హారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 కోట్ల తాటి, ఈత, ఖర్జూరం మొక్కలను పెంచినట్లు వివరించారు. మద్యం దుకాణాల్లో గీత కార్మికులకు 15 శాతం రిజర్వేషన్లను తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ రిజర్వేషన్లను 25 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ఇచ్చిన 15 శాతానికి పరిమితం చేశారని ఆరోపించారు. కొత్త మద్యం దుకాణాలకు గోప్యంగా నోటిఫికేషన్ ఇచ్చారని ఆరోపించారు. ఈ నెల 14 వ తేదీ నాడు జీవో విడుదల చేస్తే 20 వ తేదీన బయటకు వచ్చిందన్నారు. మద్యం దుకాణాల దరఖాస్తు రుసుమును రూ.రెండు లక్షల నుంచి రూ.మూడు లక్షలకు పెంచారని తెలిపారు. "పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వంలో ఒక్క ఎక్సైజ్ అధికారి కల్లు డిపోల దాడి చేయలేదు. ఇబ్బందులు పెట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో దాడులు చేసి కల్లు డిపోల లైసెన్సులు రద్దు చేస్తే బీఆర్ఎస్ హయాంలో సొసైటీలను తిరిగి పునర్ గుర్తించి లైసెన్సులు ఇచ్చారని చెప్పారు. బీసీలకు సిద్దిపేటలో అనేక అవకాశాలు కల్పించామని తెలిపారు. సిద్దిపేట మున్సిపాలిటీలో ఛైర్మన్ పదవి ఓసీ రిజర్వేషన్ వచ్చినా మూడుసార్లు బీసీలకు కేటాయించి బీసీలకు సముచిత స్థానం కల్పించినట్లు తెలిపారు. నారాయణరావు పేట మండలంలో ఎంపీపీ పదవి ఓసీ ఉన్నా బీసీలకే ఇచ్చామన్నారు. సిద్దిపేట రూరల్ లో జడ్పీటీసీ ఓసి ఉంటే బీసీలకు టికెట్ ఇచ్చినట్లు తెలిపారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బీసీలకు 41 శాతం అవకాశాలు కల్పించిందన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సర్వాయి పాపన్న ఆశయాలకు అనుగుణంగా పని చేసినపుడే ఆయన ఆశయాలను సాధించినట్లు అని తెలిపారు. పాపన్న గౌడ్ ఎన్నో గొలుసు కట్ట చెరువులు నిర్మించి నీటి ఎద్దడిని తీర్చారని చెప్పారు. అనేక రాష్ట్రాల్లో గౌడ్ లు ముఖ్యమంత్రి గా పని చేసినా కేసీఆర్ తరహాలో గౌడ్ లకు మద్యం దుకాణాలలో రిజర్వేషన్ తీసుకు రాలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని కుల సంఘాలకు విలువైన భవనాలు నిర్మించి ఇచ్చామని, కుల వృత్తి నుండి వచ్చిన వారే ఉద్యమంలో కెసిఆర్ కు అండగా నిలిచారని చెప్పారు. మూసి వేసిన కల్లు దుకాణాలు వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. దేశంలో 53 లక్షల మంది ప్రమాదవశాత్తు కల్లు గీత కార్మికులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కల్లు కాంపౌండ్లు హీనంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, వేలేటి రాధాకృష్ణ శర్మ, కూర మాణిక్యరెడ్డి, కాముని శ్రీనివాస్, అనగోని లింగం గౌడ్, కోల రమేశ్ గౌడ్, రంగు రాజు గౌడ్, గోనేపల్లి సిద్ధేశ్వర్ గౌడ్, అనగోని పరశు రాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్, నవీన్ గౌడ్, అంబటి బాల చంద్రం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బండి మల్లేశం గౌడ్, పరశురాములు గౌడ్, ఎల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబుని వి మర్శించే అర్హత మీకు లేదు

**-చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం**

**-ఇప్పటి వరకు నష్టపరిహారం ఎందుకు చెల్లించలేదు**

**-సొసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్**

**మంగపేట, ఆగస్టు24(తెలంగాణ పత్రిక)**



బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబును విమర్శించే స్థాయి కాంగ్రెస్ మం డల అధ్యక్షులు జ యరాం రెడ్డికి లేదని సొసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేం దర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం మండలంలోని నరసింహసాగర్ గ్రామం లో వడగళ్ళ వానతో పంట నష్టపోయిన రైతులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.నర్సింసాగర్,నరేంద్రరావు పేట,మోట్లగూడెం, మల్లూరు,తిమ్మం పేట,శనిగకుంట,పు రేడుపల్లి,గ్రామలలో వడగండ్ల వానతోన ష్టపోయిన రైతుల పక్షాన రైతులకు నష్ట పరిహారం వెంటనే విడుదల చేయాలని ధర్నా చేస్తే కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షుడు మైల జయరా మిరెడ్డి ధర్నాకి అర్థం తెలియదని మాట్లా డడం విడ్డూరంగా ఉందని మా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు ఆపద అంటే అనేకమంది పేద ప్రజలకు నేనున్నా నంటూ ఎన్నో సహకారాలు ఆర్థి కంగా సహాయం అందించిన చరిత్ర లక్ష్మణ్ బాబుకు ఉందని వడగళ్ల వానకు ఐదు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని మీరే చెప్ప న్నారు కానీ ఇప్పటి వరకు రైతుల అకౌంట్లో ఎందుకు వేయలేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా మీకు చిత్త శుద్ధి ఉంటే నష్టపో యిన రైతులకు వెంటనే నష్టపరి హా రాన్ని రిలీజ్ చేయా లని రాష్ట్రంలో కాం గ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చినాక యూరియా కొరత అధికంగా ఉందని చెప్పులను లైన్లో పెట్టుకుని పడిగా పులు పడాల్సిన దుస్థితి వచ్చిందని ఈ సందర్భంగా కాడ బోయిన నరేందర్ అన్నారు.ఈ కార్య క్రమంలో గ్రామ అధ్య క్షుడు ఉడుగుల శ్రీని వాస్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో గణేష్ ఉత్సవాలపై అవగాహన సదస్సు

**-శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించిన సీఐ, ఎస్ఐ**

**కొడిమ్యాల, ఆగస్టు 24 తెలంగాణ.(పత్రిక):**





కొడిమ్యాల మండల కేంద్రంలో ఆదివారం వినాయక నవరాత్రి ఉత్సవాలను మండపాల నిర్వహకులు ప్రశాంతంగా, జాగ్రత్తగా నిర్వహించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మల్యాల సి.ఐ.నీలం రవి, కొడిమ్యాల ఎస్.ఐ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీఐ నీలం రవి మాట్లాడుతూ, గణేష్ మండపాల ఏర్పాటు సమయంలో నిర్వాహకులు ప్రతిజ్ఞ చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా,శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరగాలన్నారు. విగ్రహాలను మండపాలకు తరలించే సమయంలో కరెంట్ లైన్ల వద్ద ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అవసరమైన చోట కరెంట్ శాఖను సంప్రదించాలన్నారు.మండపాల వద్ద తొమ్మిది రోజులు కచ్చితంగా రాత్రి వేళల్లో కనీసం ఒకరు లేదా ఇద్దరు ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు.వినాయకుడి వద్ద లడ్డు జాగ్రత్తగా కాపాడాలి.కోతులు. జంతువుల వల్ల విగ్రహానికి ప్రమాదం ఏర్పడకూడదని హెచ్చరించారు. ఏవైనా ఇబ్బందులు వచ్చినపుడు స్థానిక పోలీసులకు లేదా డీఎస్పీకి పోలీస్ సిబ్బందికి తెలియజేయాలన్నారు.ఎస్ఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని మండపాలను ముందుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ప్రతి మండపానికి కనీసం ఇద్దరు నిర్వాహకుల పేర్లు నమోదు చేయాల్సిందిగా సూచించారు. డీజేల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, కరెంట్ వైర్లు, మార్గంలో గుంతలు వంటి ప్రమాదకర అంశాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఏ.ఈ. రఘునాథ్ మాట్లాడుతూ, గణేష్.మండపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంట్ లైన్ల క్రింద ఏర్పాటు చేయకూడదని,అవసరమైతే సర్వీస్ వైర్లు మార్చేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. వినాయకుడి విగ్రహాలు తేవడానికి ముందు సమాచారమిస్తే, ఆయా ప్రాంతాల్లో కరెంట్ సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని తెలిపారు.ఈ అవగాహన సమావేశంలో పోలీసులు, విద్యుత్ శాఖ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొని

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఘనంగా ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

-సమాజంలో సేవ చేయడంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు ఉంది.
-పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వాలు అండగా నిలవాలి.
-రాబోయే స్థానిక ఎన్నికల్లో మన ఆర్యవైశ్యులను నిలబెట్టుకొని వారిని గెలిపించుకోవాలి.

హుజురాబాద్ ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలో ఆదివారం రోజున మండల,పట్టణ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని దుబ్బ మల్లన్న దేవాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు,పెద్దలు కుటుంబ సమేతంగా హాజరై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా చిన్నారులు చేసిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో గెలుపొందిన వారికి ఆర్యవైశ్యుల ప్రముఖుల చేతుల మీదుగా చేతుల మీదుగా బహుమతుల ప్రధానం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ ఒకచోట చేరి ఈ ఆహ్లాదకర



వాతావరణం ఏర్పడటం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత సమాజంలో సేవ కార్యక్రమాలు చేయడంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఆర్యవైశ్యులు ప్రస్తుతం పలు విధాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వాలు అండగా నిలవాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మన ఆర్యవైశ్యులను నిలబెట్టుకొని వారిని గెలిపించుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఆర్యవైశ్యులు అందరం కలిసికట్టుగా ఉంటూ ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కారానికై కృషి చేస్తూ, అభివృద్ధిలో సైతం ముందు సాగుదాం అని అన్నారు. స్థానిక ఆర్యవైశ్యులకు ఏదైనా సమస్య ఎదురైతే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేసే విధంగా



ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు ఎలిమిల్ల రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఎన్. నర్సన్న, ప్రధానకార్యదర్శి బాదం సురేష్ బాబు,ఆర్యవైశ్య ప్రముఖులు బచ్చు భాస్కర్,చంద రాజు,ఆర్యవైశ్య జిల్లా నాయకులు యాద సతీష్,అకినపల్లి మురళి, సుధాకర్,పట్టణ మహిళా అధ్యక్షురాలు ముక్క మాదవి,యూత్ అధ్యక్షులు తంగళ్లపెల్లి శ్యామ్, వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్,వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు స్వామిశెట్టి అకిలాండం,అభ్యుధయ సంఘనాయకులు మరియు వివిధ ఆర్యవైశ్య నాయకులు, స్థానిక ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకుందాం

కొడకండ్ల ఆగస్టు 24(తెలంగాణ పత్రిక):

రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందామని బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని సీతారామ గార్డెన్లో గ్రామ పార్టీ అధ్యక్షుడు మసురం రవీందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడకండ్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు , ఎంపీటీసీ , జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకునేందుకు , కాంగ్రెస్ పార్టీ విజయదిశలో ముందుకు నడిపించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రజల మద్దతుతో పాలకుర్తి నియోజకవర్గం నుంచి అధికస్థానాలలో విజయాన్ని సాధించి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒక బహుమతిగా అందించినప్పుడే మన నియోజకవర్గంకు, మరిన్ని అభివృద్ధి రంగాలలో,నిధులు మంజూరు చేయించుకోవచ్చని అన్నారు. తాజా పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో పార్టీ



శ్రేణులు పూర్తి సన్నద్ధతతో ఉండాలని, కోఆర్డినేటర్లకు సూచించారు. బూత్ స్థాయిలో, సమన్వయాన్ని పెంపొందించి, ప్రజలతో నేరుగా చర్చలు జరిపి, అభివృద్ధి, పారదర్శకత, ప్రజాస్వామ్యం పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిబద్ధతను వివరిస్తూ ముందుకు సాగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ, పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. యువత, శ్రామిక, కర్షక, మహిళా అభ్యున్నతి కి భవిష్యత్తు తరాల ప్రజల ఆశయాలకు న్యాయం చేసే మార్గం కాంగ్రెస్ పార్టీయేనని అని ఈ సందర్భంగా వారు తెలిపారు. కొడకండ్ల మండల కేంద్రానికి 200 వందల కోట్ల రూపాయలతో మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరుకు కృషి, టెక్స్ టైల్ పార్కు పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, , జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్,మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య,యూత్ అధ్యక్షులు దూది మేట్ల యాకేష్, మహిళా అధ్యక్షురాలు అందే శ్రీ వర్ణ ఏఎంసీ డైరెక్టర్లు, దేశ గాని నాగరాజు, వనం మొహన్ బత్తుల వెంకన్న, టౌన్ యూత్ అధ్యక్షులు గఫూర్, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ ఐత రాజు,రాజు టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మసురం మనోహర్,సీనియర్ నాయకులు, ఎరుకల సైదులు, కడారి శివరాములు, వీర్య నాయక్ మాజీ ఏఎంసీ డైరెక్టర్, దూలం సతీష్, పాలకుర్తి మాజీ దేవస్థానం డైరెక్టర్ అందే వెంకన్న, అందే,మల్లేష్, అందే ఎల్లయ్య, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలం అన్ని విధాలు అభివృద్ధి చేస్తా

-భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల
-ప్రభుత్వ విప్ బీర్ల

గుండాల, తెలంగాణ పత్రిక:

గుండాల మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి దశలో ముందు ఉంచుతానని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ప్రాథమిక ఆరోగ్య




కేంద్రంలో పార్లమెంట్ సభ్యుల నిధుల నుండి మంచినీటి శుద్ధికరణ కేంద్రాన్ని కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రజా సమస్యల పరిష్కార దిశగా ఎల్లవేళలా పనిచేస్తానని అన్నారు. రాష్ట్రంలో విద్య వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ద్యావ కృష్ణారెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ మండల వైద్యాధికారిని హైమావతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కుల పోరాట సభకు అనుమతి ఇవ్వక రాజ్యాంగ విరుద్ధం

-నిన్న రాత్రి నుండి ప్రజా సంఘాల నాయకుల అరెస్టు అప్రజాస్వామికం..
-ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద నిరసన కార్యక్రమం..

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 24 ఆడిచర్ల రమేష్(తెలంగాణ పత్రిక)

వరంగల్ కేంద్రం లో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా జరిగే బహిరంగ సభకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి లోని అమరవీరుల స్తూపం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమం లో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ మాట్లాడుతూ,సభకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో సభ లేదని నిర్వాహకులు ప్రకటించాక కూడా నిన్న అర్ధరాత్రి నుండి నేటి ఉదయం వరకు అక్రమ అరెస్టు లు చేయడం రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని అన్నారు.ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పాలనలో



సభలు,సమావేశాలు పెట్టుకొనే స్వేచ్ఛ లేకుండా చేయడం,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రధాన వక్తగా ఉన్నకూడ సభకు అనుమతి నిరాకరించడం సిగ్గు చేటని అన్నారు.నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని అన్నారు. మోడీ,అమిత్ షామెప్పు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నట్టు గా ఉన్నదని ఆరోపించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంఘాలపై, ఉద్యమాలపై తమ వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని
కోరారు.ప్రజాస్వామ్యం,రాజ్యాంగానికి కట్టుబడి ఉంటే ఈ సభకు అనుమతి ఇచ్చి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టు చేయబడ్డ ప్రజా సంఘాల నాయకులు,మాదన కుమారస్వామి,పౌర హక్కుల సంఘం,జ్యోతి,చైతన్య మహిళ సంఘం,ఎం.డి.సుభాన్ పౌర హక్కుల సంఘం,దేవి సత్యం,తెలంగాణ మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మికుల సంఘం జైపాల్ సింగ్,తెలంగాణ ప్రజా ఫ్రంట్,బాలసాని రాజయ్య, విరసం నాయకులు పులిపాక రవీందర్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ ముదిమడుగుల మల్లయ్య, ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక,ఏఐఎఫ్టీయూ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఆదివాసీలా హక్కుల సాధన కోసం,చట్టాల అమలు కోసం ప్రజాస్వామ్య పునరుద్దరణ కోసం పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమం లో పౌరహక్కుల సంఘం నాయకులు నారా వినోద్,శంకర్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు గుమ్మడి కొమురయ్య,పులిపాక రవీందర్,గాండ్ల మల్లేశం రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎరుకల రాజన్న,రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం ఏఐఎఫ్టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ లో బోనాల పండుగ



మోతె , ఆగస్టు 24 తెలంగాణ పత్రిక

ఆదివారం మండల పరిధిలో ని సిరికొండ గ్రామం లో బోనాల పండుగ కు గ్రామం లో చిన్నలు పెద్దలు కలిసి ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతో కోళు , మేకలు , గొర్రెపోతులు , పాలకాయలతో , నైవేద్యాలతో పసుపు కుంకాలతో బండారి తో గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ కు మొక్కలు చెల్లించడానికి ముడుపులు కట్టడానికి గ్రామంలోని చిన్న పెద్దలు ఆడపడుచులు అంగరంగ వైభవంగా ఘనంగా దేవికి పూజలు చేసి మొక్కులు చెల్లించి ముడుపులు కట్టారు అనంతరం ఈ కార్యక్రమం ముఖ్యఅతిథి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో కులాలకు మతాలకు అతీతంగా గ్రామ దేవతలను పూజిస్తూ ఐక్యతగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వానికి ఏ అవకాశం వచ్చిన కలిసికట్టుగా అర్హులైన ప్రతి ఒక్కరు అందుకొని ఆర్థికంగా అభివృద్ధిలోకి రావాలని మనస్ఫూర్తిగా దేవతలు వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న , గ్రామ శాఖ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి , మద్ది మధుసూదన్ రెడ్డి బొర్ర మధుసూదన్ , బొడుపుల పుల్లయ్య , కాంపాటి వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల స్లాబ్ లు ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



గుండాల, తెలంగాణ పత్రిక:

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అంబాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్లాబులను ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులందరూ సకాలంలో ఇండ్లను పూర్తి చేసుకోవాలని గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలను విస్మరించిందని స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు పేద ప్రజల ప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీ మాత్రమే వ్యవహరిస్తుందని ఉన్నారు. లబ్ధిదారులలో ఒకరైన జోగు రమేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నిసార్లు ఇల్లు కట్టుకుంటామని అర్జీపెట్టిన స్పందించిన వారే కరువయ్యారని పేద ప్రజల మేలుకోరేది ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని నాకు ఇల్లు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మజ్జిగ భాష, దేవనబోయిన ఐలయ్య,గౌలికర్ యుగంధర్,బద్దం సత్తిరెడ్డి,ఐలసత్తయ్య,లోడే మధు,రామ్ పాక చైతన్య,చింత శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 24




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల నూతన ఎస్సైగా ఆదివారం రోజున అనిల్ కుమార్ బాధ్య తలు స్వీకరించారు అనిల్ కుమార్ ఇంతకుముందు వేములవాడ టౌన్ ఎస్సైగా విధులు నిర్వహించారు. గంభీరావు పేట ఎస్సైగా ఉన్న , రమాకాంత్ బోయినపల్లి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై అనిల్ కుమార్, మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులకు న్యాయం చేస్తామని తెలిపారు. మండలంలో సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వివరించడం జరుగుతుందని అనిల్ కుమార్ తెలియజేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అసెంబ్లీ కో కన్వీనర్ గా గొరిగే వెంకటేష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 24 ( తెలంగాణ పత్రిక )





భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి ఉప్పల్ శాఖ ప్రస్తుత కన్వీనర్ అరటికాయల వంశీకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించడం జరిగింది, ఇట్టి సమావేశంలో గొరిగే వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఉప్పల్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి పెద్దల సమక్షంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కో కన్వీనర్ రెవెల్లి రాజు, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ లు ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ గా ప్రకటించడం జరిగింది . ఈ సమావేశంలో ఉత్సవ సమితి పెద్దలు గొరిగే కృష్ణ మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ , రావుల బాలకృష్ణ గౌడ్,బొంగు రమేష్ గౌడ్,యు బి చారి,ఉత్సవ సమితి ప్రతినిధులు,మార్నెని ఫణిందర్, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, బోరంపేట మురళి కృష్ణ, గొరిగే వెంకటేష్, వర్కల రాజేందర్ గౌడ్, తీగ విట్టల్ రావు, దువ్వాల రమేష్, నామ శ్రావణ్, ఆకుల రాకేష్, ఈదులకంటి నవీన్ గౌడ్, ఆకుల రిషికేష్, గుండె పునేందర్, తలారి విజయ్, దాడి సునీల్, సప్పిడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

-జనహిత యాత్ర నేపథ్యంలో పోలీసుల ముందు జాగ్రత్త చర్య

కొడిమ్యాల, ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక )



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఆదివారం ఉదయం స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.గంగాధర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత యాత్ర సందర్భంగా, బీఆర్ఎస్ కార్యకర్తలు యాత్రను అడ్డుకునే అవకాశం ఉన్నట్టు ఉన్నతాధికారులకు సమాచారం అందింది. దాంతో అవాంఛనీయ ఘటనలు జరిగే అవకాశాన్ని తలచి, పోలీస్ విభాగం ముందు జాగ్రత్త చర్యగా ఈ అరెస్టులను చేపట్టినట్టు తెలుస్తోంది.ప్రస్తుత పరిస్థితిని ప్రశాంతంగా కొనసాగించేందుకు పోలీసులు అన్ని అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నారు.

## ఘనంగా జరిగిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వేములవాడ ఖండ విస్తృత స్వయం సేవకుల సమ్మేళనం



వేములవాడ,ఆగస్టు,24, తెలంగాణ పత్రిక.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వేములవాడ ఖండ విస్తృత స్వయం సేవకుల సమ్మేళనం వేములవాడ పట్టణంలో ఆర్య వైశ్య సత్రం వాసవి కళ్యాణ మండపం లో ఘనంగా జరిగింది.ముఖ్య అతిథి గా ఆర్ ఎస్ ఎస్ జిల్లా సంఘచాలక్ శ్రీ దురిశెట్టి నిరంజన్ చారీ విచ్చేశారు. ఈ సమ్మేళనం కి ప్రధాన వక్తగా కరినగర్ విభాగ్ సహ కార్యవాహ శ్రీ కొంపల రాజన్న గారు హాజరయి సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చేయబోతున్న కార్యక్రమాలు, ఉత్సవాల గురించి అలాగే ఒక కార్యకర్త గా సమాజ సంక్షేమం కోసం , శక్తివంతమైన, సమాజ నిర్మాణం కోసం చేయవలసిన కార్యక్రమాల గురించి స్వయం సేవకులకు మార్గదర్శనం చేశారు.కాగా ఈ కార్యక్రమంలో సంఘ వివిధ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారని ఖండ కార్యవాహ శ్రీ కొండం పుల్లారెడ్డి తెలిపారు.

## కామ్రేడ్ సుధాకర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న పానుగంటి పర్వతాలు, పలమాకుల జంగయ్య



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఆగస్టు 24,తెలంగాణ పత్రిక.

సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి నల్లగొండ మాజీ ఎంపీ కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి అంతిమయాత్రలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు పాల్గొని నివాళు లర్పించారు అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. సిపిఐ పార్టీకి సుధాకర్ రెడ్డి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన లేని లోటును ఎవరు పూడ్చలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే రామస్వామి పుస్తకాల నర్సింగ్ రావు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి పల్నాటి యాదయ్య, మండల కార్యదర్శి నర్రగిరి, మండల నాయకులు పానుగంటి వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన సహజ శరీర దారుఢ్య పోటీలు







-రెండు రోజులుగా ఉత్సాహంగా జరిగిన బాడీ బిల్డింగ్ పోటీలు

-బాడీబిల్డింగ్లో భారత్ నుంచి ప్రపంచ ఛాంపియన్లు రావాలి: సినీ నటుడు అల్లు శిరీష్

రాజేంద్రనగర్ ప్రతినిధి,ఆగస్టు 24, తెలంగాణ పత్రిక.

భారత్ నుంచి క్రికెట్లో ప్రపంచ చాంపియన్లు వచ్చినట్టే, బాడీబిల్డింగ్లో కూడా ప్రపంచ ఛాంపియన్లు రావాలని సినీ నటుడు అల్లు శిరీష్ కోరారు. శంషాబాద్ లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన అతిపెద్ద సహజ శరీర దారుఢ్య పోటీలు 'డెక్కన్ అప్రైజింగ్ 2025' కు అపూర్వ స్పందన లభించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన అల్లు శిరీష్ మాట్లాడుతూ నా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఫిట్నెస్ అభిమానిగా చాలామందికి తెలుసన్నారు. అన్ని ఫిట్నెస్ వేదికలలో ఎంతో ఇష్టమైనది ఈ ఐసీఎన్ అన్నారు. భారత్లో బాడీ బిల్డింగ్ అనగానే స్టెరాయిడ్ తో బాడీ బిల్డ్ చేస్తారన్న అపోహ ఉందన్నారు. కానీ ఐసీఎన్ మాత్రం దీనికి విరుద్ధంగా నిలుస్తుందన్నారు. ఇది ప్రపంచవ్యాప్త సహజ బాడీబిల్డింగ్ పోటీ అన్నారు. ఒలింపిక్ క్రీడాకారులను పరీక్షించే వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ద్వారానే క్రీడాకారులను పరీక్షించనున్నారని తెలిపారు. తద్వారా విజయం ఏళ్ల తరబడి కృషి, క్రమశిక్షణ, అంకితభావానికి ఫలితంగా వస్తుందన్నారు. సహజ బాడీబిల్డింగ్ పట్ల నా ఆసక్తి మళ్లీ పెరిగిందన్నారు. నా ట్రైనర్ తరుణ్.. ఆయన ఒక ఐసీఎన్ అథ్లెట్ అన్నారు. గత ఏడాది నుంచి ఆయన మార్గదర్శకత్వంలో మళ్లీ నా శరీరాన్ని తీర్చిదిద్దుకోగలిగానని చెప్పారు. నిజమైన ఫిట్నెస్ అనేది ఎలాంటి షార్ట్కట్లు లేకుండా సాధించవచ్చనే నమ్మకం కలిగిందన్నారు. హైదరాబాద్లోనే 450కి పైగా ఐసీఎన్ అథ్లెట్లు ఉన్నారంటే ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈ సహజ బాడీబిల్డింగ్ కమ్యూనిటీ నిరంతరం విస్తరిస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. యువతకు నా విజ్ఞప్తి ఒక్కటే.. శరీరాన్ని తీర్చిదిద్దుకోవడానికి స్టెరాయిడ్లు అవసరం లేదన్నారు. సరైన ఆహారం, సరైన ట్రైనర్ మార్గదర్శకత్వం, నిరంతర క్రమశిక్షణ ఉంటే అద్భుతమైన శరీరాకృతిని సాధించవచ్చన్నారు. షార్ట్కట్లు ఆరోగ్యానికి హానికరమన్నారు. ఆరోగ్యం విషయంలోఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడ వద్దన్నారు. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు నా మనవి ఒక్కటే.. బాడీబిల్డింగ్ను అధికారికంగా గుర్తించాలన్నారు. క్రీడాకారులకు స్పాన్సర్షిప్ను అందించాలన్నారు. ఎందుకంటే, బాడీబిల్డింగ్, పవర్లిఫ్టింగ్ క్రీడలు ఒలింపిక్స్లో గుర్తింపు పొందిన క్రీడలు అన్నారు. ఈ గుర్తింపు కూడా లేని క్రికెట్కే మన దేశంలో ఎంత ప్రాధాన్యం ఉందో అందరికీ తెలుసన్నారు. భారతదేశంలో బాడీబిల్డింగ్ తగిన గుర్తింపును లేకపోయినా, ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. క్రీడాకారులకు గౌరవంతో పాటు ప్రైజ్ మనీ కూడా లభిస్తుందన్నారు. రెండు రోజుల పాటు అత్యంత ఉత్సాహంగా ఈ పోటీలు జరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది జరిగిన 70కు పైగా ఐసీఎన్ పోటీలలో ఇది అతి పెద్దదిగా నిలిచింది. ఈ ఈవెంట్కు వెల్వర్స్ ప్రెజెంటింగ్ పార్ట్నర్గా వ్యవహరించింది. దేశ, విదేశాల నుంచి వచ్చిన నాలుగు వందల మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. విభిన్న వయస్సు, వివిధ విభాగాలకు చెందిన వారు ఈ పోటీలో తమ ప్రతిభను ప్రదర్శించారు. బాడీబిల్డింగ్, ఫిట్ఫ్యాషన్, ఫిట్నెస్ మోడలింగ్, ట్రాన్స్ఫర్మేషన్ ఛాలెంజ్లలో పోటీ పడ్డారు. సినీ నటుడు అల్లు శిరీష్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు, డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జే ఆచార్య మాట్లాడుతూ ఐసీఎన్ ప్రపంచంలోనే అతిపెద్ద సహజ ఫిట్నెస్, సహజ ఫిట్ఫ్యాషన్, సహజ బాడీబిల్డింగ్ వేదిక అన్నారు. క్రీడాకారుల సమాజానికి మద్దతు ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. మానిషి సామర్థ్యాన్ని గరిష్టమాకు ప్రత్యేకత ఇచ్చే అంశం మా డ్రగ్ టెస్టింగ్ విధానం అన్నారు. పాలీగ్రాఫ్ టెస్టింగ్, వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ప్రోటోకాల్ ప్రకారం టెస్టులు నిర్వహిస్తామని చెప్పారు. మూత్ర నమూనాలు సేకరించి అమెరికాకు పంపించి టెస్టింగ్ చేయిస్తామన్నారు. సహజ ఫిట్నెస్, సహజ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భారతదేశాన్ని 'మక్కా ఆఫ్ నేచరల్ ఫిట్నెస్'గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు. హైదరాబాద్కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్నెస్ పోటీలను తీసుకు వస్తున్నామని చెప్పారు. అథ్లెట్లకు అంకితభావం, అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ.. కొత్త తరాన్ని ప్రేరేపించనున్నామని తెలిపారు. హైదరాబాద్లో సహజ ఫిట్నెస్, ఫిట్ఫ్యాషన్, బాడీ బిల్డింగ్లో అద్భుతమైన ప్రతిభ ఉందన్నారు. ఈసారి 400 మందికి పైగా వ్యక్తిగత అథ్లెట్లు పోటీపడుతున్నారని చెప్పారు. 950 పైగా ఎంట్రీలు వచ్చాయన్నారు. దీంతో 'డెక్కన్ అప్రైజింగ్ 2025' మా ఫెడరేషన్లో ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన 70కి పైగా ఈవెంట్లలోనే అతి పెద్దదిగా నిలవనుందన్నారు. ఇది సహజంగా డ్రగ్-ఫ్రీగా ఎలాంటి మందులు వాడకుండా నిర్వహించబడటం చాలా ముఖ్యమైన విషయం అన్నారు. భారత ప్రజలు ఆరోగ్యంగా, ఫిట్గా ఉండటానికి, డ్రగ్-ఫ్రీ క్రీడలను ప్రోత్సహించడానికి ఇది అత్యవసరమన్నారు. ఇది అంతర్జాతీయ స్థాయి పోటీ కావడంతో త్వరలో భారత ప్రతిభను బాలీ, దుబాయ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, యూరప్ మొత్తం, ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం వంటి దేశాలకు తీసుకెళ్తామన్నారు. ఐసీఎన్ ఇండియా హెడ్ జడ్జి జోయ్ కాంట్లిన్ మాట్లాడుతూ భారతదేశంలో సహజ ఫిట్నెస్, సహజ ఫిట్ఫ్యాషన్, సహజ బాడీ బిల్డింగ్ పోటీలు గత కొన్నేళ్లుగా విపరీతంగా జరుగుతున్నాయన్నారు. ఈ పోటీ ముఖ్య లక్ష్యం చిన్న వయస్సులో సహజ, డ్రగ్-రహిత ఫిట్నెస్ విలువలను అలవాటు చేయడమన్నారు. తద్వారా ఆ అలవాటు జీవితాంతం కొనసాగుతుందన్నారు. ఈ రోజులలో పిల్లలు డిజిటల్ పరికరాలపై అధికంగా మునిగిపోతున్నారని పేర్కొన్నారు. దీంతో చిన్న వయసులోనే ఊబకాయం, టైప్ 2 డయాబెటీస్ కు గురవుతున్నారని చెప్పారు. ఇలాంటి వేదిక వాళ్లకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. వెల్వర్స్ సహ వ్యవస్థాపకుడు ఆదిత్య మాట్లాడుతూ ఒక స్పోర్ట్స్ న్యూట్రిషన్ బ్రాండ్గా భారతదేశంలో సహజ బాడీ బిల్డింగ్కి ఒక సమగ్ర ఎకోసిస్టమ్ను నిర్మించడానికి ఐసీఎన్తో భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు. డెక్కన్ అప్రైజింగ్ 2025కు మేమే టైటిల్ స్పాన్సర్లు అన్నారు. ఐసీఎన్ పోటీలలో పాల్గొనే అథ్లెట్ల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతోందన్నారు. మా లక్ష్యం భారతదేశంలో సహజ బాడీ బిల్డింగ్ను సమగ్రంగా ప్రోత్సహించడం, ఈ రంగంలో దేశం గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయడమన్నారు.

# జ్వరం వచ్చిన వారికి డెంగ్యూ పరీక్ష నిర్వహించాలి

- అర్ఎంపి రమేశ్ క్లినిక్ సీజ్ చేసి.. అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- జిల్లా వైద్యాధికారిని ఆదేశించిన కలెక్టర్ కె.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక):





గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి... జ్వరం వచ్చిన వారికి డెంగ్యూ పరీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. ఆదివారం జగదేవ్ పూర్ మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్, వైద్య, గ్రామపంచాయతీ ఇతర అధికారులతో కలిసి డెంగ్యూ నివారణ చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వైద్యాధికారులకు, గ్రామస్తులు అధికారులు తెలియజేసినట్లు... పారిశుధ్య కార్యక్రమాలు, అలాగే వైద్య సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఫీవర్ సర్వే, డెంగ్యూ పరీక్షలు నిర్వహించే హెల్త్ క్యాంపును పరీక్షించి గ్రామం మొత్తం ఫీవర్ సర్వే నిర్వహించాలని ఫీవర్ ఏలాంటి సిమ్టమ్స్ ఉన్న డెంగ్యూ పరీక్ష నిర్వహించి వెంటనే టీ హబ్ కు పంపించి రిజల్ట్ తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికి తిరిగి నీటి నిల్వలు ఉండకుండా బయట చెత్తాచెదారం, టైర్లు, ఇతర పాత్రల్లో నీరు చేరి అందులో దోమలు లార్వా అధిక మొత్తంలో దోమల వలన రోగాల బారిన పడకుండా గ్రామపంచాయతీ అధికారులు ప్రజల్లో అవేర్నెస్ కల్పించాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో ఆసాధారణ వైద్యం చేస్తున్న అర్ఎంపి రమేశ్ క్లినిక్ సీజ్ చేయాలనీ అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిఎం అండ్ హెచ్ఓ ను ఆదేశించారు. డెంగ్యూ బారిన పడి మరణించిన శ్రావణ్, మహేష్ గృహాలకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇతర కుటుంబ సభ్యులకు ఎలాంటి సింటమ్స్ ఉన్న తెలపాలని వైద్య విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలోని డెంగ్యూ లక్షణాలు ఉండి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని సైతం ఎల్లప్పుడూ మానిటరింగ్ చేయాలని వారి కుటుంబ సభ్యులను సైతం పరీక్షల నిర్వహించాలని వైద్యాధికారులకు తెలిపారు. రోడ్ల వెంబడి వర్షపు నీరు నిల్వ ఉండకుండా, డ్రైనేజీలలో క్లీన్ చేయాలని తరచూ డ్రైడే పాటించాలని ఫగింగ్, బ్లీచింగ్ చేయాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ప్రతి ఇంట్లో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎలాంటి సింటమ్స్ కనిపించిన వెంటనే అధికారులకు తెలుపాలని ఆర్ఎంపీల వద్దకు వెళ్లి వైద్యం చేయించుకోవద్దని ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, రోజు కాచి చల్లార్చిన నీటిని తాగాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే జిల్లా ప్రజలు జలుబు, దగ్గు, జ్వరం బారినా పడిన వారు ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యం చేయించుకోవాలని డెంగ్యూ మహమ్మారిని తరిమి వేయడానికి వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిపిఓ దేవకిదేవి, డిఎం అండ్ హెచ్ఓ ధనరాజ్, ఎంపీడీవో రామ్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# యూరియా కోసం అరిగోస పడుతున్న అన్నదాత

-అన్నం పెట్టే రైతుకు తప్పని తిప్పలు
-నిల్వలు ఉన్నాయని పాలకుల మొండి సాకులు

దేవరుప్పుల, ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక):

దేవ రుప్పుల మండలంలో పలు గ్రామాల రైతులు యూరియా కోసం అరి గోస పడుతున్నారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్, ఆగ్రోస్ చుట్టూ యూరియా కోసం తిరుగుతూ పడిగాపులు కాస్తున్నారు. పది టన్నుల యూరియా లారి రాగానే గంటలోపే ఖాళీ అయిపోతున్నది. గ్రామాలకు సమాచారం తెలియగానే గ్రామాల రైతులు వచ్చే వరకే వచ్చిన కాస్త యూరియా విక్రయం చేస్తున్నారు. దీంతో యూరియా లేక పోవటంతో చేసేది లేక వెను తిరుగుతున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో ఎరువుల దుకాణాలు ఉన్నప్పటికీ యూరియా సరఫరా అవడం లేదు. దీంతో మండల కేంద్రం చుట్టే రైతులు తిరగాల్సి వస్తున్నది. వర్షాలు విస్తృతంగా కురిసి చెరువులు కుంటలు నిండి అలుగులు పోస్తే, వర్రెలు వంకలు పారి వాగులోని చెక్ డ్యాములు నిండితే మండలంలోని అన్ని గ్రామాలు కలిపి 17000 ఎకరాలు వరి నాట్లు వేయాల్సి ఉంది. ఈ ఖరీఫ్ లో ఆగస్టు రెండవ వారం వరకు 8 వేల ఎకరాలు మాత్రమే రైతులు నాట్లు వేశారు. అది కూడా గత వారం రోజులుగా ముసురు వర్షాలు కురియడంతో నాట్లు ఊపందుకోవడం వల్ల ఎనిమిది వేల ఎకరాలు మాత్రమే నాట్లు వేశారు. ఈ కొద్దిపాటి వేసిన నాట్లకే యూరియా కొరత ఏర్పడింది. వర్షాలు కురువకున్నా, గోదావరి నీరుతో రిజర్వాయర్లు నిండి సాగునీటి




కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపితే పూర్తి స్థాయిలో రైతులు నాట్లు వేసేవారు. ఈ ఏడాది ప్రభుత్వం చుక్క నీరు వదలకపోవడంతో రైతులు వర్షాల మీదనే ఆధారపడుతున్నారు. కొద్దిపాటి వర్షాలకే వేసిన నాట్లకు యూరియా అందడం లేదు. ఇప్పటికే రైతులు నానా తండాలు పడుతున్నారు. లారీ యూరియా వస్తే అధికారులు, పీఏసీఎస్, ఆగ్రోస్ నిర్వాహకులు కొర్రీలు పెడుతున్నారు. ఆధార్ లేదా రైతు పాస్ బుక్ జిరాక్స్ కావాలని, అవి తెచ్చిన వారికి యూరియా ఇస్తామని అంటున్నారు. కొంతమంది రైతులు పాసుపుస్తకాలు బ్యాంకుల్లో పంట రుణాలకు తాకట్టు పెట్టగా, వారి వద్ద కనీస జిరాక్స్ పత్రాలు కూడా లేవు. మరి కొంతమంది ఆధార్ కార్డులు ఇంటి వద్దనే ఉంచుకొని షాపుల వద్దకు రావడం, ఆధార్, పట్టా పాసు పుస్తకం జిరాక్స్ కోసం వెళ్లి వచ్చేసరికి స్టాక్ అయిపోవడంతో తిరిగి వెళ్లి పోవాల్సి వస్తోంది. అది కూడా ఒక రైతుకు రెండు బస్తాలే ఇస్తామని కొర్రీలు పెట్టడంతో ఐదు నుంచి పది ఎకరాలు నాటు వేసిన రైతులు నా నా తండాలు పడుతున్నారు.

కొద్దిపాటి నాట్లు వేసిన రైతులకు కోర్రీలు పెట్టడం, కావాల్సినన్ని బస్తాలు ఇవ్వకపోవడం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నానో యూరియా వాడవచ్చని అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఎకరా వరి నాటు పై పిచికారి చేయాలంటే పెట్టుబడి ఎక్కువ వస్తోంది. ఈ అదనపు ఖర్చును ఎవరు భరించాలని రైతులు మండిపడుతున్నారు. దేశానికి అన్నదాత వెన్నెముక అని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు ఎరువులు సరఫరా చేయడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్లకు పడగలెత్తిన వారి కైనా రైతులు వరి పంట పండిస్తేనే బుక్కెడు బువ్వ దొరికేది అనే విషయాన్ని పాలకులు మర్చిపోయి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. అన్నదాతను ఇబ్బందులు పెట్టకుండా ఉంటేనే కడుపు నిండుతుంది అనే విషయాన్ని విస్మరిస్తున్నారని వారంటున్నారు. రైతు పంట పండించి ఆర్థికంగా ఎదగడంతోపాటు అందరి కడుపు నింపుతున్నాడు అనే విషయాన్ని ప్రభుత్వాలు గ్రహించడం లేదని, కొరతకు కారకులవుతున్నారన్నారు. యూరియా నిల్వలు లేకున్నా ఉన్నాయని పాలకులు ప్రెస్ మీట్ లు పెట్టి చెబుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ విమర్శించారు. పాలకులు మొండి సాకులు మాట్లాడటం మానాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రస్తుతం ఉన్న యూరియా కొరతను తీర్చేందుకు కృషి చేయాలని సింగారపు రమేష్ డిమాండ్ చేస్తున్నారు.

# మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 24:

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మేడ్చల్ లో కొత్తగా నిర్మించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆదివారం ఘనంగా ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని, ఏఐసీసీ తెలంగాణ ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర చీఫ్ విప్ %ు% ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, కూకట్ పల్లి



నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బండి రమేష్, మేడ్చల్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో జిల్లా కార్యాలయం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలకు, కార్యకర్తలకు సులభంగా అందుబాటులో ఉండే కేంద్రంగా నిలుస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ సమావేశాలు, సమన్వయ కార్యక్రమాలు అన్నీ ఈ కార్యాలయం ద్వారానే నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, డీసీసీ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సి ప్రతినిధులు, మైనారిటీ, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే శిక్షణ ప్రతిభావంతులకు సర్టిఫికెట్లు అందజేత



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఆగస్టు 24 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆవరణంలో వారియర్స్ కరాటే ఇంటర్నేషనల్ సంస్థ యాదగిరి మాస్టర్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ ప్రతిభావంతులకు సర్టిఫికెట్స్,బెల్ట్స్ ఇప్పించి వారి ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమానికి శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్,ప్రముఖ సినీ నటులు ఇంద్రసేన,కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కరాటే వారియర్స్ మేనేజింగ్ డైరెక్టర్ బాలేష్ పాల్గొని కరాటేలో ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్కుడ మాజీ ఎంపీటీసీ చందానివల్లి శ్రీనివాస్, మల్లారం డైరెక్టర్ శివాజీ, పిఎసిఎస్ చైర్మన్ బోర్ కుంట సతీష్,గ్రామ ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## టీపిసిసి అధ్యక్షుడిని కలిసిన గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి



సిద్దిపేట(చిన్నకోడూరు), ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ఆదివారం కరీంనగర్ వెళ్తున్న క్రమంలో సిద్దిపేట జిల్లా రామునిపట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంగళ హారతులతో మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గాడిపల్లి శ్రీనివాసరెడ్డి, నాయి నరసింహారెడ్డి, కొలను నరేష్, చిన్ని సందీప్ రెడ్డి, పిన్నింటి ప్రదీప్ రెడ్డి, వాసారి మల్లేశం, సత్యయ్య, సామల సంతోష్, జనార్దన్, సురేందర్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల ప్రధానం

సిరిసిల్ల టౌన్ ఆగస్టు 24(తెలంగాణ పత్రిక)

పేద రెడ్డి బిడ్డల విద్య, వసతి, అభివృద్ధి కోసం వెంకట రామారెడ్డి చేసిన కృషి ప్రశంసనీయమని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొత్వాల్ రాజ్య బహదూర్ వెంకట రామారెడ్డి ప్రతిభా పురస్కారాల ప్రధాన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ నెలకొల్పిన వసతి గృహాల నుండి సినారే, రావి నారాయణరెడ్డి, చెన్నారెడ్డి ఇలాంటి గొప్ప వ్యక్తులు ఎందరో సాయుధ పోరాట యోధులుగా చైతన్యవంతులుగా పేరు సంపాదించారన్నారు. అన్ని రంగాల సేవా కార్యక్రమాలలో అతని సేవలు మరువలేనివని అంతటి గొప్ప వ్యక్తికి ఎలాంటి విగ్రహం ఏర్పాటు చేయలేదని, కలెక్టరేట్ చౌరస్తాలో నెలకొల్పి




తగిన గౌరవం ఇవ్వాలని జిల్లా రెడ్డి సామాజిక వర్గం తరఫున వెల్లడించారు. నిజాం కాలంలో కొత్వాల్ గా పనిచేసిన అతను ఎలాంటి అసాంఘిక కార్యక్రమా జరగకుండా ధైర్యంగా నిలబడి రెడ్ల శౌర్యం అంటే ఏమిటో ఆ కాలంలోనే చూపించారన్నారు. రెడ్డి లాంటి పదిమందికి అన్నం పెట్టే రైతన్నలు దేశానికి వెన్నెముకగా నిలుస్తున్నారు అని పేర్కొన్నారు. జిల్లాలో టెన్త్, ఇంటర్లో మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రెడ్డి ఐక్యత సాతలని పిలుపు ఇచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు ఇలాగే ప్రతిభ కనబరుస్తూ మంచి భవిష్యత్తును అందుకోవాలని ఆకాంక్షించారు. ఇందులో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, జిల్లా కోర్ కమిటీ సభ్యులు పూర్మాని రామలింగారెడ్డి, బాణాపురం రంగారెడ్డి, నేలకొండ రాఘవరెడ్డి, పాతూరి మహేందర్ రెడ్డి, పొన్నాల బాల్రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, మడుపు ప్రమోదరెడ్డి, కార్యవర్గ సభ్యులు, మండల రెడ్డి సంఘం నాయకులు, గ్రామ రెడ్డి సంఘం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొలకాని రాజు ఆధ్వర్యంలో యువకులు బిజెపి పార్టీలో చేరిక



హుజురాబాద్ ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 18 వ వార్డు కి చెందిన యువకులు అడిశెర్ల నాగరాజు, బోగ సురేష్, వార్డు అధ్యక్షులు అవాంచ వెంకటేష్ సమక్షంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు.గత పది సంవత్సరాల టీఆర్ఎస్ పాలనా, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉండి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని, బిజెపి పార్టీ మాత్రమే యువత గురించి, దేశం గురించి ఆలోచన చేస్తుండటంతో నరేంద్ర మోడీ సుపరిపాలన కళ్లారా చూస్తున్నాం కాబట్టి రేపు రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి మా వంతు కృషి చేయాలనే సంకల్పంతో బిజెపి పార్టీలో చేరుతున్నట్లు అడిశెర్ల నాగరాజు అన్నారు, ఈ కార్యక్రమంలో సారంగపాణి, గుగ్గిల సాగర్, పర్వత శివ, పెండ్యాల వంశీకృష్ణ, ఆకుల రాహుల్, ఎండి హుస్సేన్ తదితరులు పార్టీలో చేరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

-మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



తలకొండపల్లి మండలం లోని వెంకటాపూర్ గ్రామంలో నిర్ర వెల్లి శ్రీరాములు అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యుల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 4000 వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో అంజన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సోప్పరి రాము, గొర్రె అంజయ్య, నాయకులు డిల్లి ఆంజనేయులు, సొప్పరి శ్రీను, రావి చెట్టి ఆంజనేయులు, సోప్పరి తిరుపతి,సోప్పరి మహేష్, గొర్రె రాములు, గొర్రె శ్రీకాంత్, తాండ్ర మహేష్ , తాండ్ర ప్రశాంత్ గ్రామస్తులు ఉన్నారు.

## వికలాంగుల మహా గర్జన విజయవంతం చేయండి

-మండల ఎమ్మార్పీఎస్ నాయకులు..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 24



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అక్టోబర్ 9న జరిగే వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలని, ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతారని, మండల కేంద్రంలో ఆదివారం రోజున బీసీ కాలనీ, బరిగెలగూడెం కాలనీలలో ప్రజలను కలిశారు వికలాంగులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బరుకుంటం తిరుపతి మాదిగ, ప్రధాన కార్యదర్శి ఇరిగి సందీప్, జిల్లా కన్వీనర్ సాది మేక శోభారాణి, సీనియర్ నాయకులు స్వామియేల్, పరశురాములు, తిరుపతి, ప్రవీణ్, శ్రీహరి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



గుండాల, తెలంగాణ పత్రిక:

మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో పురుగుల కొమరమ్మ ఇటీవల మృతిచెందగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరంవస్తా కొండూరు గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి తాత పెద్దరాంరెడ్డి మృతిచెందగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఉమ్మడినల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి లు ఆయన పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మండడి రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, చెన్నారెడ్డి, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఎల్లారెడ్డి, ఆగస్టు24(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ జిల్లా ఉన్నత పాఠశాలలో 1984-1985 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతోపాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 24 ఆడిచర్ల రమేష్(తెలంగాణ పత్రిక)

200-10 విద్యా సంవత్సరారనికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం రామగిరి మండలం 8వ కాలనీలో జరిగింది. 15యేళ్ళ తర్వాత శాంతినికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులంతా ఒకే చోట కలుసుకుని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు . తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం చేసి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ పాఠశాల కరెస్పాండెంట్ శంకర్ ప్రసాదరెడ్డి, ఉపాధ్యాయులు గంగారెడ్డి, అంబటి కనకయ్య, జగన్, గుడాల శ్రీనివాస్, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్ గుమ్మడవెల్లి సోమేష్ కు ఘన సన్మానం



దేవరుప్పుల, ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ గుమ్మడవెల్లి సోమేష్ ను ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్స్ వర్కుషాప్, నూతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకరోత్సవం లో సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ జనగామ జిల్లా అధ్యక్షుడు కాముని రాము,జిల్లా కార్యదర్శి కొంపెల్లి భాస్కర్, ముఖ్య సలహాదారులు అమృత ఆంజనేయులు జిల్లా సభ్యుడు నరేందర్,దెవరుప్పుల మండల అధ్యక్షుడు ఎనుముల నాగరాజు, ఉపాధ్యక్షుడు నల్లసతీష్, కుటుంబ భరోసా వీరు నాయక్ నవీన్ ,వెంకట్ ,నర్సింములు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు .

## వాసవి క్లబ్ మండల అధ్యక్షులుగా కల్లేటి వినయ్



(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు 24)

మండల కేంద్రమైన రేగోడులోనీ వీర హనుమాన్ మందిరం వద్ద ఆదివారం వాసవి క్లబ్ డిస్టిక్ 105 గవర్నర్ ప్రదీప్ కుమార్ చేతుల మీదుగా రే గో డు మండల నూతన వాసవి క్లబ్ ఏర్పాటు చేశారు, వాసవి క్లబ్ మండల అధ్యక్షుడిగా కల్లేటి వినయ్ కుమార్, జనరల్ సెక్రటరీగా గున్న వెంకటేశం, ట్రెజరీగా గున్న శివకుమార్, ఎన్నికైనారు, నూతనంగా వాసవి క్లబ్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన వినయ్ కుమార్ రేగోడు లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినిలకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, నాయకులు చి దిరే కృష్ణ, కల్లేటి నందకుమార్, కల్లేటి అశోక్ కుమార్, కల్లేటి రమేష్ ,మునిగేల శ్రీనివాస్, గున్న ప్రభాకర్, సంతోష్ కుమార్, సత్యం సంగమేశ్వర్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కంపెనీలకు దీటుగా పోటీ ఇస్తున్న బాండ్ టైట్

కోదాడ : ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక )

ప్రస్తుత మార్కెట్లో అనేక కంపెనీలు వస్తున్నప్పటికీ బాండ్ టైట్ నమ్మకానికి, నాణ్యతకు, ప్రముఖ కంపెనీలకు దీటు సీసీగా మార్కెట్లో నిలిచిన కంపెనీ బ్రాండ్ టైట్ అని సౌత్ ఇండియా సేల్స్ హెడ్ రాహుల్ మాంగ్ అన్నారు ఆదివారం పట్టణంలోని స్థానిక వేమూరి సుధాకర్ ఫంక్షన్ హాల్ లో కార్పెంటర్ కార్మికులకు కంపెనీపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాహుల్ మాంగ్ పాల్గొని మాట్లాడుతూ తమ కంపెనీ 1998వ సంవత్సరం స్థాపించబడి నేటికీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని ఇప్పటికీ వినియోగదారులకు



సేవలందిస్తుందని తెలిపారు తమ కంపెనీ ఐదు రకాల ఉత్పత్తులు పైపుల్, వాటర్ ట్యాంక్స్, ఫెవికాల్, స్ప్రే, హుడ్, కలర్స్, బాండ్ టైట్ ఉత్పత్తులు లభ్యమవుతాయని ఈ ఐదు ఉత్పత్తులు కూడా పట్టత్వానికి నమ్మకానికి మారుపేరని, తెలిపారు తమ కంపెనీ ఉత్ కార్పొరేట్ కార్మికులు వినియోగించి యజమానుల వద్ద పేరు తెచ్చుకోవాలని తెలిపారు. అనంతరం కార్పొరేట్ కార్మికులకు డెమో ప్రదర్శన ద్వారా పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందే పొందిన కార్మికులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమములో సౌత్ సేల్స్ హెడ్ ఆఫీసర్ రాహుల్ మాంగ్, ఎన్ డి ఎం సౌత్ అవినాష్ కుష కర్, ఆర్ఎస్ఎం తెలంగాణ రంజిత్ కుమార్ సింగ్, ఏ ఎస్ ఎం తెలంగాణ నసీ కేతన్ సేల్స్ ఆఫీసర్స్ నవీన్ గోనే విష్ణువర్ధన్ సందీప్ హర్షవర్ధన్ రెడ్డి వినయ్ కోదాడ సాయి కృష్ణ డీలర్ కొత్తూరు కిషోర్ కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కామారెడ్డి, ఆగస్టు 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ప్రజావ్యతిరేక పాలన అంతం కావాలంటే రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. ఆదివారం మద్నూర్ మండలంలోని అంతపూర్, మద్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, పార్టీ నాయకులు విఠల్ పటేల్ మద్నూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తైదలవర్ రాజు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇస్తానన 6 గ్యారెంటీలు ఇచ్చే 420 హామీలు అమలు చేయడంలో



ప్రజలకు మోసం చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వము విఫలం అయిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని సూచించారు. తెలంగాణ సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఆలుపెరగని పోరాటం చేసిందని గుర్తు చేశారు. ప్రజలకు చేతకాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వనికి ప్రజలు తొందరలోనే తగిన బుద్ధిచెబుతారన్నారు. కాంగ్రెస్, పార్టీ మీద ప్రజలకు నమ్మకం పోయిందని స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే సరికి ఇంకా భారీ ఎత్తున వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ లో పార్టీలోకి చేరుతారని తెలిపారు. పార్టీని నమ్ముకున్న వారికి పార్టీ ఎప్పుడు అన్యాయం చేయదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బన్సీ పటేల్ కాశీనాథ్ పటేల్ మాజీ సొసైటీ చైర్మన్ పాకల్ విజయ్ గోవింద్ పటేల్ వాగ్ మరే మరోతి మండల బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతన్నల కష్టాలు కాంగ్రెస్ పార్టీకి కనిపిస్తలేవా

-రైతులకు యూరియా సరఫరా చేయడం లేదని రోడ్డుపై బైఠాయి

-నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి

శివ్వంపేట/తెలంగాణ పత్రిక24

రైతులకు యూరియా కష్టాలు కాంగ్రెస్ సర్కార్ కు కనిపిస్త లేవా అంటూ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం శివ్వంపేట పీఏసీఎస్ ముందు రైతులతో కలిసి నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారిపై ఎమ్మెల్యే బైటాయించి, రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం యూరియా సరఫరా చేయక పోవడం వల్లే రైతులకు కష్టాచ్చి పడ్డాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు పొద్దున లేచినప్పుడు యూరియా కోసం వస్తే తిండితిప్పలు లేకున్న తాగడానికి కనీసం మంచినీళ్లు కూడ అందించే నాథుడే లేదని, ఇవన్ని కష్టాలు పడ్డగాని యూరియా దొరుకుతుందో లేదో కూడ తెలవని పరిస్థితి ఏర్పడిందని ఆమె ఆవేదన



వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యంతోనే రైతులకు యూరియా కష్టాలు వచ్చాయని, మహిళలు చంటి పిల్లలతో వచ్చి క్యూ లైన్లో నిలబడితే ఆధార్ కార్డుకు ఒక బస్తా యూరియా అందించడమేంటని ఆమే మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పాత రోజులు తెస్తామని ఎన్నికల ప్రచారంలో చెపితే ఏదోగొప్పగా చేస్తారనుకున్నామని, కాని నిజంగానే పాత రోజులు తెచ్చి చెప్పులు లైన్లో పెట్టె దుస్థితిని తీసుకోచ్చారని ఆమె మండిపడ్డారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతుంటే ప్రభుత్వ పెద్దలు, అధికారులు ఏం చేస్తున్నారని ఆమే ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కష్టాలు తీర్చుతామని అన్నదాతల ఓట్లు దండుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ రైతులకు యూరియా కష్టాలు తెచ్చిపెట్టిందని ఆమే ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలతోనే యూరియా సరఫరా నిలిచి పోయిందని, గతంలో కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామానికి ఎరువులు అందించి, రైతులను కొడుపులో పెట్టుకునా చూసుకున్నారని ఆమె వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించకుంటే బీఆర్ఎస్ తరుపున ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని ఆమె హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ప్రధానకార్యదర్శి రాజశేఖర్ గౌడ్, గూడూరు యాదాగౌడ్,రామగౌడ్, కల్లూరి వెంకటేష్, పత్రాల శ్రీనివాస్ గౌడ్, పద్మ వెంకటేష్, వంజరి కొండల్, లక్ష్మీనర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ రాజకీయ ప్రస్థానంపై పుస్తకం ఆవిష్కరించిన సీఎం

కామారెడ్డి, ఆగస్టు 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ 45ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై 'లాయల్టి అండ్? లెగసీ' పేరుతో రచించిన పుస్తకాన్ని సీఎం రేవంత్?రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్?లోని గాంధీభవన్?లో శనివారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నో ఒడిదొడుకుల మధ్య మొదలైన రాజకీయ ప్రస్థానం ఒకే పార్టీలో 45 ఏళ్లుగా కొనసాగుతూ ఎన్?ఎస్?యూఐ, యూత్ కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఉమ్మడి రాష్ట్రంలో అనేక పదవులను ఆయన అధిరోహించారు. రెండుసార్లు మంత్రి, ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత ప్రభుత్వ సలహాదారుగా నేటి వరకు ఆయన రాజకీయ



ప్రస్థానాన్ని ఈ పుస్తకంలో పొందుపర్చారు. షబ్బీర్?అలీ బాల్యం నుంచి షబ్బీర్ అలీ బాల్యం, విద్యాభ్యాసం మొదలుకొని, విద్యార్థి నాయకుడిగా ఆయన పోషించిన పాత్రను ఈ పుస్తకంలో ప్రస్తావించారు. విద్యార్థిగా ఉన్నప్పటికీ, ప్రజల సమస్యల పట్ల చూపిన చొరవను ఫొటోలతో కలిపి వివరించారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సమయంలో ఎదుర్కొన్న కష్టాలు, ఎమ్మెల్యేగా చేసిన సేవలు, మంత్రిగా పోషించిన బాధ్యతలు కూడా ఈ పుస్తకంలో చోటు చేసుకున్నాయి. తొలిసారిగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి ఆయన పోరాటాలు, తన పనితీరుతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన అంశాలను ఈ పుస్తకంలో రచించినట్లు కాంగ్రెస్? నాయకులు పేర్కొన్నారు. కామారెడ్డి మండలం ఉగ్రవాయి శివారులో జరిగిన బాంబుదాడి అనంతరం ఆయన చూపిన ధైర్యం, పట్టుదల, ఆయన ప్రజలతో కలిసే తీరు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న విధానాన్ని పుస్తక

## అనాధ ఆశ్రమంలో మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 తెలంగాణ పత్రిక

హనుమకొండలోని అతిథి అనాధాశ్రమంలో దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్వి నాయకులు కోరపల్లి రాజేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి అనాథ,మానసిక,దివ్యాంగ పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది . అనంతరం కొరపల్లిరాజేష్ మాట్లాడుతూ వాసుదేవరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమ%శీ%లో టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మచార్ల శరత్ చంద్ర, తాడవేణి రమేష్,శివ, నంచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బి ఆర్ ఎస్ పార్టీలో చేరికలు

-నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజు.
-ఉప సర్పంచ్ బట్టు అరుణ రవి తో పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ ఎస్ పార్టీలో చేరికలు.

నర్సంపేట ఆగస్టు 24 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గం,దుగ్గొండి మండలం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన బి ఆర్ యస్ లో చేరిన పలువురు కార్యకర్తలు నాయకులు,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి ...కొల్లూరి రాజు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు,దేశాయిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బట్టు అరుణరవి తో సహా పలువురు పార్టీని వీడారు.కాంగ్రెస్ పార్టీని విడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు....అభివృద్ధి కోసం బిఆర్ ఎస్ పార్టీలో చేరుతున్న యువత.కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యువతను మోసంచేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి....రోడ్లను రద్దుచేసి గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రస్తుత ఎమ్మెల్యే....నియోజకవర్గ అభివృద్ధి నిధులను సొంత ఏజెన్సీ కాంట్రాక్టు సంస్థకు మళ్లించుకుంటున్నా ప్రస్తుత ఎమ్మెల్యే....రైతుల యూరియా కష్టాలు తీర్చలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం...కేసీఆర్ నాయకత్వం లో మండలంలోని అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసాను.....కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలలో అభివృద్ధి శూన్యం..మండల అభివృద్ధికి నేను తెచ్చిన నిధులను రద్దుచేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ తో కొట్లాడి వందల కోట్ల నిధులు నర్సంపేట నియోజకవర్గానికి నిధులు తెస్తే అవి చెల్లవని కాంగ్రెస్ పార్టీ అసమర్ధ నాయకులు ప్రచారం చేస్తున్నారు...అదే జీవో ల ద్వారా వచ్చిన రోడ్ల పనులు రద్దు చేస్తున్నారు..సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వసూళ్ల దందా చేస్తున్నారు..పోలీసులను ,అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలపై ,మా పార్టీ కార్యకర్తల పైన దాడులు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ కార్యదర్శి ,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసి లు,క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు , గ్రామ పార్టీ ముఖ్య నాయకులు , పార్టీ పెద్దలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ నిర్లక్ష్యం వల్ల పాత బ్రిడ్జి కూల్చివేత

-బ్రిడ్జినీ కన్నెత్తి చూడని స్థానిక ఎంపీ
-గంభీరావుపేట కష్టాలు వర్ణించతరమా
-ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 24



రాజన్న సిరిసిల్ల జిల్లాబీగంభీరావుపేట మండల కేంద్రంలో ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారి గంభీరావుపేట లింగన్నపేటలో మధ్యలో ఉన్న వాగులో తాత్కాలికంగా మట్టి రోడ్డు పోయగా వాగు ఉధృతంగా రావడంతో మట్టి రోడ్డు కొట్టుకుపోయి కామారెడ్డి సిద్దిపేట రాకపోకలు నిలిచిపోయాయి గత సంవత్సరం క్రితం తాత్కాలికంగా మట్టి పోసిన రోడ్డు తెగిపోయిన విషయం మండల ప్రజా ప్రతినిధులకు తెలిసి కూడా బ్రిడ్జి పనులపై ప్రజా ప్రతినిధులు నాయకులు మాట్లాడలేని దుస్థితి వ్యవసాయ రైతులకు ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులు జరుగుతున్నది మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు నిర్లక్ష్యం వల్లనే బ్రిడ్జి కూల్చివేసిన ఘటన గంభీరావుపేట మండల కేంద్రంలో చోటు చేసుకోవడం జరిగింది గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్లనే ఈరోజు రాకపోకలకు అంతరాయం కలగడం జరుగుతుంది స్థానిక ఎంపీ బండి సంజయ్ కుమార్ కూడా ఇంతవరకు బ్రిడ్జిని సందర్శించిన దాఖలాలు లేవు ఇప్పటికైనా స్థానిక ఎంపీ తో పాటు శాసనసభ్యులు ప్రత్యేక తీసుకొని బ్రిడ్జి పనులను తొందరగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవలనీ కోరుతూ స్థానిక కాంట్రాక్టర్ త్వరలోనే మట్టి పోసి ప్రజలకు అంతరాయం కలవకుండా చూడాలని కోరుతున్నాం ప్రభుత్వం బ్రిడ్జి పనులు తొందరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈకార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు నాయకులు బరిగేల సురేష్ పాల్గొన్నారు

# అస్వస్థతకు గురైన అంగన్వాడి చిన్నారులకు ఆస్పత్రికి వెళ్లి

-ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరమార్శ

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 24

జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రత్నాపూర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఎలుక పడ్డ నీటిని తాగిన చిన్నారులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ఆదివారం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పిల్లలను పరామర్శించి, తల్లిదండ్రులకు మనోధైర్యం కల్పించారు. అస్వస్థతకు గురైన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు, అక్కడి నుండే ఫోన్ ద్వారా ఎమ్మెల్యే సునితారెడ్డి సీపీడీఓ హేమ భార్గవిని వివరణ కోరగా తాగునీటిలో సుందెలుక పడ్డ విషయాన్నీ రత్నాపూర్ అంగన్వాడీ సిబ్బంది గమనించలేదని, అందువల్ల పిల్లలు కలుషిత నీళ్ళు తాగి అస్వస్థతకు గురయ్యారని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ పిల్లల తల్లి దండ్రులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేలా కృషి చేస్తామని ఆమె అన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని, పిల్లల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్,జడ్పీ మాజీ కో ఆప్షన్ మన్సూర్, శివ్వంపేట మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,నర్సాపూర్ మండల



పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్,శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ఈటూరి శివ కుమార్, వేమారెడ్డి, రాంమోహన్ రెడ్డి,బొగ్గుల యాదగిరి, బొగ్గుల శ్రీనివాస్,విజయ్,భాలేష్,సోమ న్న గారి రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# తప్పుడు ప్రచారాలను మానుకోవాలి

- అభివృద్ధి చేయడంలో పోటీ పడండి అడ్డుకోవడంలో కాదు
- మండల అభివృద్ధి కోసం కృషి చేస్తాం
- విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావుల గంగారెడ్డి వెల్లడి

నిర్మల్ జిల్లా ముధోల్(లోకేశ్వరం)ఆగస్టు24 (తెలంగాణ పత్రిక):

మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై తప్పుడు ప్రచారాలను మానుకోవాలని ముధోల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు.ఎడ్ బిడ్ గ్రామంలో మునుపెన్నడు లేనివిధంగా అనేక అభివృద్ధి పనులను చేశామన్నారు. ఎడ్బిడ్ గ్రామంలో నిర్మించిన రూ .30 లక్షల సిసి రోడ్డును పంచా యతీరాజ్ అధికారులు ఆన్లైన్లో బిల్లు చేయలేదన్నారు. చేయని రూ.7 ల క్షల సీసీ రోడ్డు పనులకు ఆన్లైన్లో ఎఫ్టీవో జనరేట్ చేశారని అన్నారు. జిల్లా పంచాయతీరాజ్ అధికారుల తప్పిదం వల్ల ఎడ్బిడ్ గ్రామంలో సంఘటన జరిగిందన్నారు. సంబంధిత అధికారుల విన్నపం మేరకు ఎడ్బిడ్ లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని దీన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు నిలిపి వేసిన మాట వాస్తవమేనని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు నాయకులు సోషల్ మీడియా, పత్రికలో నాపై అబండాలు, నిందలు వేయడం తగదన్నారు. నాపై బురద చల్లే నాయకులు గత పదేండ్ల పదవి కాలంలో ఎన్ని డబ్బులు సంపాదించారు ఆధారాలతో సహా పత్రిక ముఖంగా త్వరలో బయట పెడతామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ... పార్టీలో చురుకుగా పనిచేసే ప్రజలకు సేవ చేస్తే ఓర్చుకోలేని కొందరు నాయకులు అడ్డు తగులుతున్నారని అన్నారు. ఇప్పటివరకు అష్టా గ్రామంలో రూ .90 లక్షల అభివృద్ధి పను లను చేసి గ్రామాన్ని సస్యశ్యామలంగా చేశానని తెలిపారు. అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొందరు నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని త్వరలో తగుబుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఎడ్బిడ్ రోడ్డు విషయంలో పంచాయతీరాజ్ ఏఈఈ సస్పెషన్ కావడం చాలా బాధాకరమైన విషయమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎడ్బిడ్ రోడ్డు విషయమై జిల్లా కలెక్టర్ విచా రణ జరిపి న్యాయం చేయాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ పటేల్, మార్కెట్ కమిషన్ డైరెక్టర్ రామ్నాథ్, నాయకులు ప్రేనాంథ్ రెడ్డి, పతంగి కిషన్ ఆత్మ స్వరూప్, దిగం బర్, ఖలిధ్ పటేల్, పల్లె నగేష్, అజీజ్, కాలేవర్ దిగంబర్ ,సుందుర్ యాదవ్,హౌసేకర్ ప్రకాష్, సేవలాల్ అధ్యక్షులు కనక పురం అనిల్,తదితరులు పాల్గొన్నారు.



## ఒక్క బస్తా కూడా దొరకక వెనుదిరిగిన రైతులు

-పోలీస్ పహారాలో యూరియా బస్తాల సరఫరా



శివ్వంపేట/తెలంగాణ పత్రిక 24

అన్నదాతలకు అవసరమైన యూరియా సంచులను ఆదివారం పోలీస్ పహారా మధ్య అధికారులు అందజేశారు.శివ్వంపేట పీఏసీఎస్ బ్యాంకుకు 560 బస్తాల యూరియా రావడంతో విషయం తెలుసుకున్న అన్నదాతలు ఉదయమే భారీ సంఖ్యలో వచ్చి క్యూ లైన్ లో నిల్చున్నారు. యూరియా కోసం కొంతమంది మహిళలు చిన్న చిన్న పిల్లలతో వచ్చి భారీ క్యూ లైన్ లో నిలబడి నానా ఇబ్బందులు పడ్డారు. ఎస్ఐ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసి ఎలాంటి గొడవలు లేకుండా రైతులకు యూరియా బస్తాలను మండల వ్యవసాయ అధికారి లావణ్య, బ్యాంకు సీఈఓ మధు యాదవ్ పర్యవేక్షణలో ఒక్కో ఆధార్ కార్డుకు ఒక్కో సంచిని అధికారులు అన్నదాతలకు అందజేశారు.మరిన్ని లారీల యూరియా మండలానికి వస్తుందని, రైతులెవరు దిగులు చెందొద్దని ఎఓ లావణ్య తెలిపారు.ఈకార్యక్రమంలో ఎఈఓ మౌనిక, ఎఎస్ఐ సాయిలు, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి గౌడ్,కానిస్టేబుళ్లు విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్, కృష్ణ, ఆనంద్, శేఖర్,సుధాకర్,హరి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడులకు 25% రిజర్వేషన్లు కల్పించాలి

-జిల్లా జై గౌడ ఉద్యమ అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్

కామారెడ్డి , ఆగస్టు 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గౌడ్లకు ఇచ్చిన హామీ ప్రకారం వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లలో 25% రిజర్వేషన్లు కల్పించాలని జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణలో 2 సంవత్సరాలలో తాటి, ఈత చెట్లపై నుండి ప్రమాదానికి గురై 1145 మంది గీత కార్మికులు చనిపోయారు. తక్షణమే వారి కుటుంబాలకు ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని అన్నారు. వైన్ షాపులలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో గౌడులకు 15% ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మానిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం సవరించి, గౌడులకు వైన్సులలో, రెస్టారెంట్లలో, బారులలో 25% కేటాయించాలన్నారు. గౌడ్లపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్నగారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరు సిద్దా గౌడ్, కరోల్ల శేఖర్ గౌడ్, బొంబోతుల సురేష్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్, దేవేందర్ గౌడ్, భూపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్బ ఆరాధ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిఎంజి యువసేన సభ్యులు

శివంపేట/తెలంగాణ పత్రిక 24






ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా కూతురు ఆరాధ్య పుట్టినరోజు సందర్భంగా మహేష్ అభిమానులు ఘనంగా ఆరాధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్ అన్న అభిమానులు పిఎంజి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన త్రిషమ్మ

టేక్మాల్ ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):



టేక్మాల్ మండలం బొడ్మట్ పల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన కంకర (సింగూరి) బీరప్ప భార్య విట్టమ్మ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకారం అని యువ నాయకురాలు త్రిష రాజనరసింహ అన్నారు.విట్టమ్మ మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకులు యువ నాయకురాలు, రాజనరసింహ ఫౌండేషన్ ఛైర్మెన్ గౌరవ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిషమ్మ దృష్టికి తీసుకువెల్లారు. వెంటనే స్పందించిన త్రిషమ్మ తక్షణ సహాయంగా రూ.15000 రూపాయలు అంత్యక్రియలకి అందజేశారు.కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని సూచించారు.స్థానిక నాయకుల ద్వారా నగదు అందజేశారు. వెంబడే స్పందించి ఆర్ధిక సహాయం అందించిన త్రిషమ్మ కు కుటుంబ సభ్యులు,స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. బోడ్మట్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పు శంకరప్ప 11 ,వేల రూపాయలను ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భరత్ భూషణ్,చీలపల్లి రవి శంకర్, భవాని అంజయ్య,శంకర్,రమేష్,చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఏన్కూర్ మండలంలో పర్యటించిన బానోత్ మంజుల





ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 24:

వైరా నియోజకవర్గం దివంగత నేత బానోత్ మదన్‌లాల్ స్ఫూర్తితో ఆయన సతీమణి బానోత్ మంజుల ఆదివారం ఏన్కూర్ మండలంలో పర్యటించారు. ఏన్కూర్, మేడేపల్లి, రాజులపాలెం, రేపల్లెవాడ గ్రామాల్లో స్థానిక ప్రజలతో ఆప్యాయంగా మెలసిన ఆమె, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేద మరియు బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తలకు ఉత్సాహం నింపుతూ ఎవరూ అధైర్యపడవద్దు, నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను అని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో పాల్గొన్న స్థానికులు మాట్లాడుతూ బానోత్ మదన్‌లాల్ చేసిన సేవలు మరువలేనివి.మంజుల ని చూస్తుంటే ఆయన మళ్లీ మన మధ్యకే వచ్చినట్లుగా అనిపిస్తోంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మదన్‌లాల్ స్ఫూర్తి మంజుల ద్వారా కొనసాగుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మేదరమెట్ల రాము, కిలారి కిరణ్, బాదావత్ బాలాజీ, మల్లంపాటి మాధవరావు, మండల నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, ఎం.రాతి మోహన్రావు, కొండలరావు, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, మేడ వెంకట్, ఎస్కె ఖాసిం, పూర్ణకంటి నాగరాజు, దుగ్గిరాల రమేష్, అజ్మీర రైలు, దుంపల వినోద్, గణేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చిలుముల కిషన్ రెడ్డి 6 వర్ధంతి సందర్భంగా అతని చిత్రపటానికి నివాళులర్పించిన

-నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి

శివంపేట/తెలంగాణ పత్రిక 25



ఈరోజు కీ"శే చిలుముల కిషన్ రెడ్డి గారి 6వ వర్ధంతి సందర్భంగా యొక్క స్వగృహం నందు చిత్రపటానికి నివాళులు అర్పించిన నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి.

## పేకాట కేంద్రంపై పోలీసుల దాడి



పెద్దకొడప్ గల్ఆగస్టు 24

మండలంలోని పేకాట కేంద్రంపై దాడి చేసి 5మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అరుణ్ కుమార్తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు కేంద్రంపై దాడి చేసి 5మందిపై కేసు న మోదు చేయడంతో పాటు రూ.4190 స్వాధీనం చేసుకు న్నామన్నారు.దీంతో పాటుగానే 5పోన్లు, చేయడం జరిగిందని తెలిపారు. మం డలంలో ఎవరూ పేకాట ఆడిన ఉపేక్షించేది లేదని, వారి పై కేసులు నమోదు చేస్తామన్నారు. పేకాట వ్యవసనంలో అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, పేకాట ను ఉపేక్షించేదిలేదన్నారు. ఇంక గ్రామాలలో ఎవరైనా పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే అటువంటి వారి గురించి తమకు 87126 86179 నెంబర్కు సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

భిక్కనూర్ ఆగస్టు 24



మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూమిని కామారెడ్డి మండలం నరసన్న పల్లి గ్రామానికి చెందిన రాజిరెడ్డి (46) ట్రాక్టర్ తో దున్నుతుండగా ట్రాక్టర్ కు అడ్డుగా వచ్చిన విద్యుత్ వైర్ తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# పొలిటికల్ మైలేజ్ కోసమే విద్యారంగంలో కొత్త హామీలు

-25 నుండి 30 వరకు తెలంగాణ విద్యార్థి పోరు యాత్ర

-పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సురేష్

కామారెడ్డి , ఆగస్టు 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




పొలిటికల్ మైలేజ్ కోసమే విద్యారంగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త హామీలు ఇస్తున్నారని పిడిఎస్యూ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు జి. సురేష్ విమర్శించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) కామారెడ్డి కమిటీ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, ఈ నెల 25 నుండి 30 వరకు విద్యార్థి పూర్ యాత్ర నిర్వహించనున్నామని తెలిపారు. ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న, ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నదని అన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పింది అన్నారు. వెంటనే విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ, 28 డిఇఓ పోస్టుల ఖాళీలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్యాధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షహాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు.

# ఢిల్లీ కార్లతో... జాగ్రత్త సుమా...

-కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కనిపిస్తున్న ఢిల్లీ నెంబర్ ప్లేట్ కార్లు

-తొందరపడి కొంటే మూల్యం చెల్లించుకోక తప్పదు

-కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కనిపిస్తున్న ఢిల్లీ నెంబర్ ప్లేట్లు

తెలంగాణ పత్రిక కుత్బుల్లాపూర్ ఆగస్టు 24:



కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని రాష్ట్రంలోని ఢిల్లీ కార్లు ముంచేత్తుతున్నాయి. నియోజకవర్గంలోని చుట్టుపక్కల ఎక్కడ చూసినా పాత వెహికల్స్ కనిపిస్తున్నాయి. ఏ షోరూంలో చూసిన ఢిల్లీ నెంబర్ ప్లేట్లతో ఉన్న కార్లే కనిపిస్తున్నాయి. అందరికీ అన్ని బడ్జెట్లలో సెకండ్ హ్యాండ్ కార్లు లభిస్తుండడంతో కొత్త వాటితో పోటీగా వీటి అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయి. ఇక్కడి సెకండ్ హ్యాండ్ కార్ల రేటుతో పోలిస్తే ఢిల్లీ కార్లు 30 నుంచి 40 శాతం చౌక ధరకే దొరుకుతుండడంతో కొనుగోలుదారులు కూడా వాటిపై ఆసక్తి చూపుతున్నారు. ఓఎల్ఎక్స్ లాంటి ఆన్ లైన్ ప్లాట్ ఫామ్ వేదికగా కొందరు, అమ్మకాలు కొనుగోలు చేస్తుంటే.. మరికొందరు ఢిల్లీ నుంచి బల్కుగా కార్లు కొని తెప్పించి,, ఇక్కడ షోరూం లలో పెట్టి తమ ఆఫీసు ల దగ్గర పెట్టి అమ్ముతున్నారు. ఇంకొందరు సోషల్ మీడియాలో కార్లను చూపించి వీడియోలు పెట్టి బుకింగ్ లు కూడా తీసుకుంటున్నారు. ఒకేసారి ఎక్కువ కార్లు బుకింగ్ తీసుకొని పెద్ద కంటైనర్లలో ఢిల్లీ నుంచి ఇక్కడికి తెప్పించి కస్టమర్ ఇంటిదగ్గరకు డెలివరీ చేస్తున్నారు.

**అగ్గువకే కార్లు ఎందుకంటే...**

గత కొన్నేండ్లుగా డిల్లీలో ఎయిర్ పొల్యూషన్ విపరీతంగా పెరిగిపోతుంది. ఇలాంటి కారణాలతో పదేండ్లకు పైబడిన డీజిల్ కార్లను బ్యాన్ చేస్తూ అక్కడి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. జూలై 1 నుంచి ఢిల్లీలో అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం 10 ఏళ్ల కంటే పాతబడిన డీజిల్ వాహనాలకు, 15 ఏళ్లకు పైబడిన పెట్రోల్ వాహనాలకు ఇంధనం నింపడం పైన అక్కడి ప్రభుత్వం నిషేధం విధించింది. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో ఈ నిబంధనల అమలును కాస్త వాయిదా వేశారు. కానీ ఇప్పుడు కాకపోతే మరికొన్ని రోజులకైనా ఇలాంటి వాహనాలపై యాక్షన్ తప్పదని తేలడంతో వాటిని అమ్మాలని ఓనర్లు నిర్ణయించుకుంటున్నారు. కొంచెం పాత బండ్లను కూడా మార్చి ఎలక్ట్రిక్ కార్లను కొంటున్నారు. దీంతో ఢిల్లీలో రిజిస్ట్రేషన్ అయ్యి 15 ఏళ్లకు పైబడిన 60 లక్షలకు పైగా కార్లు ఒక్కసారిగా పనికిరాకుండా పోయాయి. వాటిని ఎంతోకొంతకు కొనుగోలు చేస్తున్న అక్కడి డీలర్లు వాటిని ఇతర రాష్ట్రాలకు తరలించి అమ్మేస్తున్నారు. మన రాష్ట్రంలోని సెకండ్ హ్యాండ్ డీలర్లు వాటిని కొనుక్కొచ్చి కొద్ది లాభంతో రీసెల్ చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు ఇక్కడ చిన్న కారు నడుపుతున్న వారు కూడా కొద్దిగా బడ్జెట్ పెంచుకొని ఢిల్లీ నుంచి తెచ్చిన సెవెన్ సీటర్ కారులను వినియోగిస్తున్నారు. రూ 20 లక్షల లోపే బెంజ్ బీఎండబ్ల్యూ ఆడి లాంటి కార్లను కొనుక్కొని మురిసిపోతున్నారు.

**సెకండ్ హ్యాండ్ కార్లు కొన్నవాళ్లకు,,, ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

తక్కువ రేటుకు వస్తుందని తొందరపడకుండా ఢిల్లీ కార్లను పూర్తిగా చెక్ చేసుకోవాలని ఒరిజినల్ పేపర్లను చూసిన తరువాతే కొనుగోలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. తొందరపడి కొంటే మూల్యం చెల్లించుకోక తప్పదని, బాడీ పెయింట్ నుంచి స్పేర్ పార్ట్స్ వరకు అన్ని ఒరిజినల్ వెనా? కాదా? అని సరిచూసుకోవాలన్నారు.

# తెలంగాణలో మాలలు ఉనికి ప్రమాదం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తెలంగాణ రాష్ట్రంలో మాలలు ఎవరికి వారుగా సొంత సంఘాలు ఏర్పాటు చేసుకొని నాయకత్వం కొరకు మాల మహానాడు పేరుమీద కార్యక్రమాలు నిర్వహించడం వలన భవిష్యత్తులో మాలల ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ వలన మన విద్యార్థులకు మాల ఉద్యోగులకు రోస్టర్ పద్ధతి ద్వారా తీరని అన్యాయం జరుగుతుంది రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మాల సంఘాలు ఒకే గొడుగు కిందికి వచ్చి మాల మహానాడు పేరుమీద వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అలాగే ఒక్కో జిల్లాలో ఐదు ఆరుగురు అధ్యక్షులుగా జాతీయ అధ్యక్షులుగా ఎవరికివారు చేసుకుంటున్నారు ఈ పరిస్థితిని మనమందరం చూస్తూనే ఉన్నాం అందువలన మనమందరం క్రితం లో ఐక్యంగా మాలల సింహ గర్జన రాష్ట్రం సదస్సును నిర్వహించి పాలకవర్గాల గుండెల్లో పరుగులు పెట్టించాము భవిష్యత్తులో కూడా మరో మారు మాలల సత్తా నిరూపించుటకు ముందుగా జిల్లాల వారీగా మేధావులు స్త్రీలు ఉద్యోగులు విద్యార్థులు యువజనలతో ప్రజా సంఘాలతో ఆత్మీయ సమ్మేళన జరిపి హైదరాబాద్ నడిబొడ్డు వర్గీకరణ వ్యతిరేక పోరాటం సింహ గర్జన మహాసభను జరపాలని భారత రాజ్యాంగం కల్పించిన ఉమ్మడి రిజర్వేషన్లను యధాతరంగా ఉంచుటకు ఏకమై ఐక్యంగా కదిలి రావాలని మన ప్రియతమ నాయకులు వివేక్ తో ఈరోజు హైదరాబాదులో తన నివాసంలో ముచ్చటించడం జరిగింది దానికి వారు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంతెటి వీరభద్రయ్య మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల హసేన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరివి దయానంద్ మాల మహానాడు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటేశ్వర్లు మాల మహానాడు విద్యార్థి నాయకులు సాలె నితీష్ కుమార్ యువజన నాయకులు శ్రీనివాస్ పాల్గొని త్వరలో ఖమ్మంలో జరిగే వన మహోత్సవానికి గౌరవనీయులు శ్రీ వివేక్ ని ఆహ్వానించడం జరిగింది అలాగే ఖమ్మం జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు ఎక్కువ మొత్తంలో ప్రతిష్టించాలని వారు కోరడం జరిగింది మీరు అన్నట్టుగాన అధిక మొత్తంలో అంబేద్కర్ విగ్రహాలను మీ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది అలాగే భారత రాజ్యాంగం కల్పించిన వెసులుబాటును ఉపయోగించుకొని అత్యున్నత న్యాయస్థానంలో ఎస్సీ వర్గీకరణ ను రద్దు చేసే వరకు ఉద్యమించాల్సిందిగా కోవడం జరిగింది

# రైతులను వెంటాడుతున్న యూరియా కష్టాలు

-పోలీస్ బందోబస్తు నడుమ యూరియా పంపిణీ.


-వ్యవసాయ అధికారి టోకెన్ ఇచ్చిన.

-పి ఎ సి ఎస్ సిబ్బంది నిరాకరణ.

-నానో యూరియా లిక్విడ్ తో యూరియా లింకు.

నర్సంపేట ఆగస్టు 24 తెలంగాణ పత్రిక





నర్సంపేట మండలం లోని కమ్మపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం వద్ద ఆదివారం వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో పోలీస్ పహారా తో యూరియా పంపిణీ చేశారు. ఉదయం నుంచి రైతులు క్యూ లో నిలబడి వ్యవసాయ అధికారితో తమ వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలు చూపించి యూరియా కి సంబంధించిన టోకెన్ తీసుకొని యూరియా గోదాం కి వెళితే అక్కడి సిబ్బందికి టోకెన్ తీసుకొని ఒకరికి రెండు చొప్పున యూరియా ఇస్తున్నారు, దాసరి పల్లె గ్రామం సీతారాం తండాకి చెందిన గిరిజన రైతు కు 5 ఎకరాల భూమి సాగు చేస్తున్నాడు యూరియా కోసం వారి భార్య కుమారున్ని తీసుకొని అగ్రికల్చర్ ఏఈఓ దగ్గర 3ఝ టోకెన్లు రాయించుకొని లైన్లో నిలబడ్డాను, మూడు గంటలు నిలబడ్డ తర్వాత నా సీరియల్ వచ్చింది, పిఎసిఎస్ సిబ్బంది రెండు టోకెన్ల మీద నాలుగు బస్తాలు ఇచ్చాడు ఇంకో టోకెన్ ఇవ్వమని నేను 5 ఎకరాల భూమి సాగు చేస్తున్నాను పంట అదను దాటిపోతుంది, తర్వాత యూరియా వేసిన లాభం లేదు అని, ఇవ్వమని రైతు అడగగా నేను ఇవ్వను అని హెచ్చరిస్తూ దురుసుగా ప్రవర్తించగా సహనం కోల్పోయిన గిరిజన రైతు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ బందోబస్తులో ఉన్న పోలీసులు కలుగజేసుకొని ఇటు రైతుని అటు వ్యవసాయ శాఖ సిబ్బందిని శాంతపరిచనట్టు రైతులు తెలిపారు.ఇట్టి విషయంపై ఉన్నత స్థాయి అధికారులు జోక్యం చేసుకొని ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆ రైతులు డిమాండ్ చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సమ్మె కాలానికి ఫైన్ విధానం రద్దు చెయ్యాలి

**-వై. రాంగోపాల్, ఏఐటీయూసీ మణుగూరు ఏరియా సెక్రటరీ డిమాండ్.**

**మణుగూరు ఆగస్టు 24, తెలంగాణ పత్రిక.**



మణుగూరు ఏరియాలో నాన్ సివిల్ (లోకల్ టెండర్స్) ద్వారా పనులు చేస్తున్న కార్మికులకు ఫైన్ విధానం రద్దు చెయ్యాలని ఏఐటియుసి మణుగూరు బ్రాంచ్ సెక్రటరీ వై రామ్ గోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంట్రాక్టు కార్మికులు గత నెల 9వ తేదిన దేశవ్యాపిత సమ్మెలో పాల్గొన్న రోజులకి కార్మికులపై పెనాల్టీ వేయడం దారుణమని అన్నారు. అట్టి పెనాల్టీ (ఫైన్) తిరిగి చెల్లించే విధానాన్ని ఉపసంహారించుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచి సెక్రటరీ వై రాంగోపాల్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో డీజీఎం పర్సనల్ సలగల రమేష్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అలాగే యూజర్ డిపార్ట్మెంటూ నుండి ప్రతినెల మాస్టర్లు, సరైన సమయానికి రాక పోవడంతో కాంట్రాక్టు కార్మికులకు జీతాలు అందక, అనేక ఆర్థిక ఇబ్బదులు పడుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సమయానికి వేతనం వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యన్ని కోరారు. అదేవిధంగా వేతనాలు సమయానికి ఇవ్వని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరిస్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ బేరర్స్ ఆదేర్ల సురేందర్, శనగరపు కుమారస్వామి మణుగూరు ఏరియా కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు నాయకులు అవినాష్, ప్రవీణ్, రవి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# దాది ప్రకాశమణి స్మృతిలో విశ్వ బంధుత్వ దినోత్సవం

**-దేశవ్యాప్తంగా 1500 బ్రహ్మకుమారీ సేవా కేంద్రాల్లో గిన్నీస్ రికార్డు లక్ష్యంగా రక్తదానం**

**-నిజామాబాద్ లో ప్రారంభించిన పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి**

**నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 24, (తెలంగాణ పత్రిక)**






బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నిజామాబాద్ సాయినగర్ సేవా కేంద్రం వారు సంస్థ మాజీ సంచాలకులు దాది ప్రకాశ మణి 18 వ స్మృతి దినాన్ని పురస్కరించుకుని భారత దేశంతో పాటు నేపాల్ లో గల 1500 బ్రహ్మకుమరి సేవా కేంద్రాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.. విశ్వ బంధుత్వ దినోత్సవం నిర్వహించి భారీ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఒక లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించాలని ప్రపంచములోనే అతి పెద్ద బ్లడ్ కలెక్షన్ గా గిన్నీస్ రికార్డు కైవసం చేయబోతున్నట్టు తెల్పింది. ఈ నెల 17 న ఢిల్లీ లో కేంద్ర ఆరోగ్య శిశు సంక్షేమ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు ఆదివారం నిజామాబాద్ సాయినగర్ బ్రాహ్మకుమారి సేవా కేంద్రంలో జరిగిన మెగా రక్తదాన శిబిరాన్ని చీఫ్ గెస్ట్ గా విచ్చేసిన జాతీయ పసుపు బోర్డ్ చైర్మన్ పల్లె గంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గంగారెడ్డి మాట్లాడుతూ భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అభినందించారు. ఆపద లో ఆపరేషన్ సమయం లో డెలివరీ ల సమయాల్లో ఎంతో రక్తం అవసరం ఉంటుందని తెలిపారు. వీరితో పాటు బీజేపీ కార్పొరేటర్ కిషోర్ అశేష దత్త బ్రహ్మకుమారు టీచర్ వనజ బహేన్ రక్తదానం చేసిన వారికి అభినందనలు తెలిపారు. కామారెడ్డి నుండి వచ్చిన బి అనిల్ చైర్మన్ గంగారెడ్డికి సంస్థ పరిచయం చేశారు. చైర్మన్ కు స్వాగతం పలికిన మారుతి గుప్త మాట్లాడుతూ దాది ప్రకాష్ మని చరిత్ర తెలియపరుస్తూ 1969 నుండి ఈ సంస్థ భాద్యతలు స్వీకరించినప్పటి నుండి 100 సెంటర్ల సంస్థను 8000 సేవా కేంద్రలుగా విస్తరించారు. సంస్థను విశ్వ విద్యలయాముగా అభివృద్ధి చేశారు. ఐక్యరాజ్య సమితి లో 1986 సంవత్సరాన్ని శాంతి కోసం పనిచేస్తున్న దాది పేరున శాంతి పథకం 1987 లో దాదికి శాంతి దూత అవార్డు ఇచ్చారు. 1954లో జరిగిన 2 వ ప్రపంచ మత సమ్మేళనం కు నేతృత్వం వహించారు. హాంగ్ కాంగ్, సింగపూర్,ఇండోనేషియా మలేషియా దేశాల్లో ఆరు నెలలపాటు పర్యటించి రాజయోగవిద్య ఆవశ్యకత ను అంతర్గత శాంతి వసుధైక కుటుంబం ప్రేమనే కుటుంబ వ్యవస్థకు ఆధారమని తద్వారా విశ్వ బంధుత్వం సాధ్య మోతుందని ప్రపంచానికి తెలిపారు. 1984 లో ప్రకాశమని దాది కి ధర్మ చక్ర అవార్డు. 1992 లో ఉదయ్ పూర్ మోహనల్ సుఖడియా యూనివర్సిటీ డాక్టర్ ఆఫ్ లెటరీఛర్. 2994 లో ముంబై కి చెందిన వార్ జైంట్ అవార్డు తో సత్కరించారు. న్యూ ఢిల్లీ లో జరిగిన ప్రపంచ మత పార్లమెంట్ ధర్మ రత్న అవార్డు తో సత్కరించారు.అనేక దేశాల్లో దాధికి విశేష మైన అవార్డులు మేడాల్సు పొందటం జరిగింది. మౌంట్ అబూ సంస్థ హెడ్ క్వార్టర్ లో ఉపన్యాసాన్ని తెలుగు లో ట్రాన్స్లేషన్ చేసే భాగ్యం లభించిందని బి మారుతి తన అనుభవాన్ని తెలియ జేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో లింగా రెడ్డి సుజాత 100 మంది బ్రహ్మకుమారి సోదరి సోదరులు పాల్గొన్నారు.. సుమారు 90 వరకు రక్త దాతలు పాల్గొన్నారు. 7వ బెటాలియన్ కు చెందిన 18 మంది పోలీసులు రక్త దానం చేశారు. కార్యక్రమము విజయవంతం చేసిన జాతీయ పసుపు బోర్డ్ చైర్మన్ కు సంస్థ ప్రసాదం శాలువా కప్పి లక్ష్మి నారాయణుల చిత్ర జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమము బ్రహ్మకుమారి సోషల్ సర్వీస్ విభాగం నిర్వహించిందని బి మారుతి తెలిపారు. ఈ కార్యక్రమములో సుజాత సంస్థ కు చెందిన ఇతర సెంటర్ల టీచర్ లుకూడా పాల్గొన్నారు..

# పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

**- ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి.**

**- ఉస్మానియా విశ్వవిద్యాలయం పార్ట్ టైం అధ్యక్షులు బోనకుర్తి సోమేశ్వర్.**

**ఆగస్టు 24, సిటీబ్యూరో :**



ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఓయూ పార్ట్ టైం టెక్చరర్ అధ్యక్షులు బోనకుర్తి సోమేశ్వర్ కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నేడు క్యాంపస్కు రానున్న నేపథ్యంలో ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం పర్యటన నేపథ్యంలో పలు కీలక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి అని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఆశీస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలనీ, ఫ్యాకల్టీ స్థాయిని అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టుగా అప్ గ్రేడ్ చేయాలనీ, వేతనాలు, ఇతర ఉద్యోగ భద్రత విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం మరింత చొరవ చూపుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఓయూలో 250కి పైగా పాట్ టైం అధ్యాపకులు పని చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా 2వేల మంది పైగా పని చేస్తున్నారు. అధ్యాపకులకు గౌరవ వేతనం ఇవ్వడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని తెలిపారు. ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తమ మేనిఫెస్టోలో పార్ట్ టైం ఫ్యాకల్టీ గురించి రాసుకున్న వాగ్దానాలను తిరిగి చూసుకుని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్ట్ టైం లెక్చరర్ల వేదన, సమస్యలు ఎప్పటికప్పుడు నిరాశాజనకంగా చీకటిలోనే మగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక నిర్మాణాలతోపాటు నిజమైన అభివృద్ధి అంటే పాఠం చెప్పే అధ్యాపకులను వెట్టి కార్మికులుగా కాకుండా వర్సిటీలో గౌరవ వేతనంతో సమ న్యాయం చేకూర్చాలని కోరారు. పార్ట్ టైం ఫ్యాకల్టీ పర్మనెంట్ టెక్చరర్లకు ఏ మాత్రం తగ్గకుండా కొన్నిసార్లు కొరత ఉన్నా ఫ్యాకల్టీ డిపార్టుమెంట్లో ఒక సీనియర్ ప్రొఫెసర్ లా పని చేస్తూ ఉన్నా, ఉద్యోగ భద్రత లేదనీ, సెలవులు లేవనీ, కొన్ని నెలలుగా వేతనాలు రావనీ, మెడికల్, పెన్షన్ సదుపాయాలేవీ ఉండవు సరి కదా వారు కెరీరిలో అప్గ్రేడ్ అవ్వడానికి రెగ్యులర్ పాకల్టీకి ఉన్న ఫెసిలిటీస్ లో 10శాతం కూడా ఉండదని తెలిపారు గెస్ట్ అధ్యాపకుల పనికి, పారాలకు సరిపడే గౌరవం, వేతనాలకు స్థిరత్వం ఊనట లభించడం లేదని తెలిపారు. వీసీ, విభాగాధిపతులు కొంత చోటు కల్పించినా, ప్రభుత్వ స్థాయిలో ఎలాంది సంకల్పం లేకపోవడం. బాధాకరం అని తెలిపారు. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వ పెద్దలు, మేధావులు పార్ట్ టైం లెక్చరర్ల -సమస్యలను విచారించి, ధృడమైన నిర్ణయాలు తీసుకుంటే తెలంగాణ విద్యారంగానికి, ఓయూ ప్రగతికి రాబోయే తరాల స్ఫూర్తికి సరైన మార్గం చూపినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు.

# సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం భట్టి

**-వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం సురవరం సుధాకర్ రెడ్డి భౌతికఖాయం వద్ద నివాళులు అర్పించారు. హైదరాబాద్ హిమయత్ నగర్ లో మఖ్దుమ్ భవన్ లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయం వద్ద వారు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నిబద్ధతతో పనిచేసే నాయకులు కొందరే ఉంటారని అలాంటి నిబద్ధతగల నాయకులలో ఒకడైన సురవరం సుధాకర్ రెడ్డి గారి పేరు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.



# ముగ్గురు దొంగల అరెస్ట్

**-దొంగిలించిన సామాను స్వాధీనం..**

**-కోర్టు ముందు హాజరు పరిచిన పోలీసులు**



**రామారెడ్డి ఆగస్టు 24**

ఈనెల 19వ తేదీన మండలంలోని ఉప్పల్వాయి గ్రామానికి చెందిన కంకణాల దిలీప్ ఇంట్లో, గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారు. ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్, స్టావ్, బంట పాత్రలు, ద్విచక్ర వాహనాన్ని దొంగిలించారు. దీంతో బాధితుల వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ కేసులో నిందితులు ఉట్ల శ్రీనివాస్, షేక్ సలాం, రఫీ లను అరెస్టు చేసి, దొంగిలించిన సామాన్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై లావణ్య తెలిపారు.

## అంగన్వాడీల హక్కుల కోసం సమర శీల పోరాటాలు

**- అంగన్వాడి ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలి**

**- అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి**

**- ప్రారంభమైన అంగన్వాడీ యూనియన్ జిల్లా మహాసభలు**




**ఆగస్టు 24 మెదక్ :**

అంగన్వాడీల హక్కుల సాధన కోసం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో అనేక సమరశీల పోరాటాలు నిర్వహించామని అంగన్వాడీ, ఉద్యోగులకు పర్మినెంట్ చేసి, ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.జయలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం సంగారెడ్డిలోని పీఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడీ యూనియన్ జిల్లా 5 వ మహాసభలను మహాసభలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసీడీఎస్ తో పాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విధాన విద్యా విధానంచట్టాన్ని తెచ్చిందన్నారు. ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సిఫార్సులను అమలు చేస్తుందని, ఐసీడీఎస్ ను నిర్వీర్యం చేయడానికి నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గకరమన్నారు. ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు విద్యాశాఖకు అప్పగించడం సరైంది కాదని, ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణ వెనక్కి తీసుకొని ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ కి, హెల్పర్స్ ఇవ్వాలని, వాలంటీర్లకిచ్చే అదనపు వేతనం అంగన్వాడీ టీచర్లకు ఇవ్వాలని, టీచర్ హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం ప్రభుత్వం పెంచిన వయోపరిమితిని 60 సంవత్సరాలకు కుదించాలని, రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ టీచర్స్ కు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు, మట్టి ఖర్చులకు రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పీఫ్, ఈ ఎస్ఐతో పాటు ప్రమాద భీమా రూ.20 లక్షలు ఇవ్వాలని, అర్హులైన ఆయాలను టీచర్స్ గా ప్రమోట్ చేయాలన్నారు. ఈ మహాసభల్లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి పి.మంగ, శశికళ, కోశాధికారి ఏసుమణి, అంగన్వాడి యూనియన్ నాయకురాలు అరుణ, విజయ, ఇందిర, యేసుమని, కవిత, గౌరమ్మ, విజయ, స్వరూప, అనురాధ, జమున, భ్రమరాంభ, బాలమణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com